

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 3 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 19





# అతివ... నిర్ణేత!

గెలిపించేది నువ్వే...

నిర్ణయాత్మక శక్తిగా మహిళా ఓటర్లు

మున్సిపల్ లో వారి ఓట్లే అధికం



**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్:** అతివల ఓటే శాసనంగా మారబోతుంది. తాజాగా వెల్లడైన ఓటరు జాబితాను పరిశీలిస్తే అతివల శక్తి నేతల తలరాత మారుస్తుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ పరిధిలో మహిళలే ఎక్కువగా ఓటు హక్కును కలిగి ఉన్నారు. హోరాహోరిగా సాగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మహిళల ఓట్లు కీలకంగా మారాయి. దాదాపు 11 మున్సిపాలిటీల్లో వీరి ఓట్లే అధికంగా ఉండటంతో అన్ని పార్టీల అభ్యర్థులు ఆమె ఆశీస్సుల పై దృష్టి పెడుతున్నారు. వారిని ప్రసన్నం చేసుకునేలా తమకే ఓటేయాలని మిగతా 2లో..

## జాతర ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలు సహించం

కేటీఆర్ నీ దురహంకారం తగ్గించుకో

ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగిన మంత్రి సీతక్క

జాతరను విజయవంతం చేయడంలో అన్ని శాఖల అధికారులు శ్రమించారు

2లో





2లో

## వరంగల్ కాకతీయుల వారసత్వ కట్టడాల పై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలి

ఎంపీ డాక్టర్ కడియం కావ్య

## సరస్వతి అంత్య పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి


రూ.30.60 కోట్లతో పుష్కరాల ఏర్పాట్లు

మే 21 నుంచి సరస్వతి అంత్య పుష్కరాలు

భక్తులకు ఇబ్బందులు లేకుండా అంత్య పుష్కరాల ఏర్పాట్లు

వీడియో కాన్ఫరెన్స్ లో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్

2లో



# అతివ... నిర్ణేత!

మొదటి పేజీ తరువాయి..

విజ్ఞాపనల్ని మహిళా లోకానికి వినిపిస్తున్నారు. నిర్ణయాత్మక శక్తిగా ఎదిగి అభ్యర్థుల గెలుపు ఓటములను తారుమారు చేసే సత్తాను తమ హక్కు రూపంలో చూపించబోతున్నారు.

### ఆశావహుల ప్రయత్నాలు...

పోటీదారుల విజయావకాశాన్ని మార్చగలిగేలా సత్తా మహిళా ఓటర్లకు ఉండటంతో వారిని ఆకట్టుకునేందుకు చీరెలు, ఇతర బహుమతులను పంచేందుకు ఆశావహులు తమ వంతు ప్రయత్నాల పై దృష్టి సారించారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో అభ్యర్థులు అతివల ఓట్లు రాబట్టుకోవడం పై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

### మహిళలే అధికం...

మున్సిపాలిటీల్లో మహిళ ఓటర్లే అధికంగా ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 3,35,244 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,63,088 మంది ఓటర్లు మహిళలు 1,72,087 మంది ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళ ఓటర్లు 8,999 మంది అధికంగా ఉన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ మినహా అన్ని జిల్లాలో మహిళ ఓటర్లే అధికంగా ఉన్నారు. నర్సంపేట లో 30 వార్డులు ఉండగా మొత్తం ఓటర్లు 40, 968 మంది పరుషులు 19, 642 ఓటర్లు కాగా మహిళ ఓటర్లు 21, 323 , వర్ధన్నపేట మున్సిపాలిటీలో వార్డులు 12 ఉండగా ఓటర్లు 10, 526 పురుషులు 5,109 ఉండగా మహిళా ఓటర్లు 5,416 మంది ఉన్నారు. పరకాల మున్సిపాలిటీ లో 22 వార్డులు ఉండగా మొత్తం ఓటర్లు 26,784 మంది ఉండగా 12,937 మంది పురుషులు ఉండగా 13,847 మహిళ ఓటర్లు ఉన్నారు. జనగామ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులు ఉండగా ఓటర్లు 44, 045 కాగా పురుషులు 21,358, మహిళ ఓటర్లు 22,678, స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డులు ఉండగా 18,550 మంది ఓటర్లు ఉండగా పురుషులు 8,913 మంది మహిళ ఓటర్లు 9,636 , మహబూబాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 36 వార్డులు ఉండగా ఓటర్లు 65,712 కాగా పురుషులు 31,550 , మహిళ ఓటర్లు 34,121 మంది , డోర్నకల్ మున్సిపాలిటీ లో 15 వార్డులు ఉండగా మొత్తం ఓటర్లు 10, 869 , పురుషులు 5,160, మహిళ ఓటర్లు 5709 , కేసముద్రం మున్సిపాలిటీ లో 16 వార్డు లు ఉండగా మొత్తం 15,963 మంది ఓటర్లు ఉండగా పురుషులు 7,762, మహిళా ఓటర్లు 8,201 , మరిపెడ మున్సిపాలిటీలో వార్డులు 15 వార్టులు ఓటర్లు 13,687, పురుషులు 6,709 , మహిళ ఓటర్లు 6,978, తొర్రూర్ మున్సిపాలిటీలో వార్డులు 16 ఉండగా ఓటర్లు 21,451 పురుషులు 10,501, మహిళ ఓటర్లు 10,942, భూపాలపల్లి మున్సిపాలిటీలో వార్డులు 30 ఉండగా ఓటర్లు మొత్తం 52,726, పురుషులు 26,786, మహిళ ఓటర్లు 25,936, ములుగు మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా మొత్తం ఓటర్లు 13, 963, పురుషులు 6,661 , మహిళ ఓటర్లు 7300 ఉన్నారు. దీంతో మహిళా ఓటర్ల ను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు ప్రత్యేక దృష్టి సారించారు.

## సరస్వతి అంత్య పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి పిబ్రు02 మేజర్ న్యూస్:సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పుష్కరాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. మే 21 నుంచి ప్రారంభమయ్యే సరస్వతి అంత్య పుష్కరాల కోసం ప్రభుత్వం రూ.30.60 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. శాశ్వత పనులను వేగంగా పూర్తి చేసి, టెండర్లు పిలిచి నిర్ణీత గడువులో పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.

# జాతర ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలు సహించం...



ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్): ములుగు ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర ప్రతిష్టను దెబ్బతీసేలా కావాలనే కొంతమంది రాజకీయ పార్టీలు, కొన్ని మీడియా సంస్థలు, కొందరు స్వాములు తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మేడారం జాతర నిర్వహణలో భాగంగా వారం రోజుల పాటు తాము 24 గంటలూ అక్కడే ఉండి పనిచేశామని, కోట్లాది మంది భక్తులు సుఖశాంతులతో దర్శనం చేసుకున్నారని తెలిపారు. జాతరను సక్సెస్ చేయడంలో సహకరించిన ములుగు జిల్లా మీడియా సోదరులకు, అధికారులు, పోలీసులు, పారిశుధ్య సిబ్బందికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గుడి నిర్మాణం ప్రారంభమైన నాటి నుంచే ఆదివాసీ విశ్వాసాలకు వ్యతిరేకమని తప్పుడు ప్రచారాలు సాగుతున్నాయని పేర్కొన్నారు. గుడిలో చేసిన ప్రతి మార్పు పూజారుల ఆమోదం, ఎండోమెంట్ కమిషనర్ అనుమతితోనే జరిగిందని స్పష్టం చేశారు. అయినప్పటికీ సమ్మక్క గద్దెల వద్ద కూడా రాజకీయాలు చేయడం దురదృష్టకరమన్నారు. శుక్రవారం సాయంత్రం విఐపి వాహనాలు భారీగా రావడంతో కొంతసేపు ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడిందని, అది బస్సులు లేకపోవడం వల్ల కాదని తెలిపారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని పేర్కొన్నారు. కొంతమంది విఐపిలు వందలాది మందితో, అనేక వాహనాలతో రావడం వల్లే ఇబ్బందులు తలెత్తాయన్నారు.వ్యక్తిగత భూముల్లో జరిగిన చిన్న వ్యాపారాలను కూడా దందాలుగా చిత్రీకరించడం కుట్రపూరితమని మండిపడ్డారు. ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమాలు చేస్తే తామే బాధ్యత వహిస్తామని స్పష్టం చేశారు. జాతరలో ప్రమాదాలు జరుగుతాయని, ప్రాణనష్టం జరుగుతుందని యూట్యూబ్లు, టీవీ ఛానళ్లలో చేసిన ప్రచారం పూర్తిగా అవాస్తవమని అన్నారు. ఈసారి మాస్తో పాటు క్లాస్, సూపర్ క్లాస్ భక్తులు కూడా పెద్ద ఎత్తున రావడం కొందరికి జీర్ణించుకోలేక నెగటివ్, నరేటివ్న సృష్టిస్తున్నారని విమర్శించారు. రాజకీయాలపై మాట్లాడితే మాట్లాడొచ్చుగానీ, దేవతలను, జాతరను కించపరచడం సహించబోమన్నారు. జాతరలో 13 వేల మంది పోలీసులు, 40 రోజుల పాటు జిల్లా యంత్రాంగం సేవలందించిందని తెలిపారు.

తాగునీటి ట్యాంకులు, చలివేంద్రాలు, టాయిలెట్లు, షెడ్లు, తల్లులు, పిల్లల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని వివరించారు. చిన్నచిన్న లోపాలు ఉంటే భవిష్యత్తులో సరిదిద్దుకుంటామని తెలిపారు. సమ్మక్క-సారలమ్మలు అన్ని కులాలు, అన్ని మతాలు నమ్మే ప్రకృతి దేవతలని, వారి కీర్తిని తగ్గించే కుట్రలను తక్షణమే మానుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడటమే తమ బాధ్యతని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ నేతలు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, చింత నిప్పుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కాకతీయుల వారసత్వ కట్టడాల పై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలి

### ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ, ఫిబ్రవరి 2 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ లోని కాకతీయుల కాలం నాటి చారిత్రక కట్టడాల సంరక్షణ, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు చేపట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు. ప్రధానంగా వరంగల్ జిల్లాలోని చారిత్రక కట్టడాలను నేషనల్ మిషన్ ఆన్ మాన్యుమెంట్స్ అండ్ యాంటిక్విటీస్ ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాల కింద అభివృద్ధి చేస్తున్నారా? గత మూడేళ్లుగా వాటికి కేటాయించిన నిధులు ఎంత? ఆక్రమణలు, నిర్మాణ నష్టం నివారించేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? అనే అంశాలపై లోక్సభలో సంస్కృతి శాఖ మంత్రిని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య వివరణ కోరారు.దీనికి సమాధానంగా కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పురావస్తు శాఖ ఆధ్వర్యంలో మొత్తం ఎనిమిది కేంద్ర పరిరక్షిత స్మారక కట్టడాలు ఉన్నాయని, వాటిలో వరంగల్ లోని వెయ్యి స్తంభాల ఆలయం, వరంగల్ కోట కూడా ఉన్నాయని తెలిపారు. జాతీయ సంరక్షణ విధానానికి అనుగుణంగా ఈ కట్టడాల పరిరక్షణ, సంరక్షణ పనులు నిరంతరం జరుగుతున్నాయని, ప్రస్తుతం ఇవి మంచి స్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు.తెలంగాణలో స్మారక కట్టడాల సంరక్షణకు 2022-23లో రూ.15.50 కోట్లు,2023-24లో రూ.14.38 కోట్లు, 2024-25లో రూ.6.80 కోట్లు కేటాయించగా రూ.6.77 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. హృదయ్ పథకం కింద వరంగల్ను వారసత్వ నగరంగా అభివృద్ధి చేయగా,2018లో వెయ్యి స్తంభాల ఆలయం వద్ద టైల్ పార్కింగ్, లైటింగ్ సదుపాయాలు కల్పించారని తెలిపారు. 2022లో వరంగల్ కోట ఉత్తర ద్వారం, కుష్ మహల్, స్వయంభూ ఆలయ సముదాయం, కీర్తి తోరణం వద్ద ఫసాడ్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే, వరంగల్ లోని స్మారక కట్టడాల కోసం ప్రత్యేక పథకాలు ఏవీ ప్రతిపాదించలేదని మంత్రి స్పష్టం చేశారు. ఆక్రమణల నివారణకు పురావస్తు శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఆర్కియాలజీ ఆధ్వర్యంలో షోకాజ్ నోటీసులు జారీ చేయడం, జిల్లా యంత్రాంగం, పోలీసులతో సమన్వయం చేసుకుని తొలగింపులు చేపట్టడం, వాచ్ అండ్ వార్డ్ సిబ్బంది, ప్రైవేట్ భద్రతా సిబ్బందిని నియమించడం, తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రస్తుతం జరుగుతున్న నిర్వహణ పనులను స్వాగతిస్తూనే, వరంగల్ స్మారక కట్టడాల కోసం ప్రత్యేక కేంద్ర పథకాలు లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. కాకతీయుల కాలంనాటి అమూల్య వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు కాపాడేందుకు, వరంగల్ పర్యాటకాభివృద్ధికి దోహదపడేందుకు కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని ఎంపీ కోరారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి



## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

కాటారం, ఫిబ్రవరి 02, మేజర్ సూర్య న్యూస్: రాష్ట్రంలో జరిగే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం ధన్వాడ గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో పట్టణాలు అభివృద్ధి జరిగే లేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ మంత్రిగా పట్టణ ప్రాంతాలను అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. పరి పాలనకు సంబంధించి మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు కావాలంటే, ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని తద్వారా మరింత అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు సన్న బియ్యం, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని తెలిపారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపులు లేకపోవడం తీవ్ర నిరాశపరిచిందని అన్నారు . విభజన హామీ చట్టంలో రాష్ట్రానికి ఏర్పాటు చేయవలసిన 42 అంశాలను చేయకపోగా, ప్రత్యేక నిధులు కూడా కేటాయించకపోవడం కేంద్ర మొండి వైఖరికి నిదర్శనం అని అన్నారు . హైదరాబాద్ నగర అభివృద్ధికి సంబంధించిన మెట్రో రైలు 2 విస్తరణ ఇతర మౌలిక సదుపాయాల కోసం బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయిస్తుందని ఆశించామని తెలిపారు. తెలంగాణకు దక్కవలసిన ఐఐఎం, నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలు ఇవ్వడం లేదని తెలిపారు. రాష్ట్రం నుంచి బిజెపి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న 8 మంది ఎంపీలు, ఇద్దరు మంత్రులు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సర్పంచ్ చిటూరి మహేష్ గౌడ్, దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచులు మజీద్, తిరుపతి గౌడ్, కామిడీ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 12 అవార్డులు సొంతం చేసుకున్న ములుగు లయన్స్ క్లబ్

ములుగు,ఫిబ్రవరి 02:(మేజర్ న్యూస్ సూర్య): లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ రెండవ రీజనల్ ప్రాంతీయ మహాసభ నిత్య బంకెట్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రొసీడింగ్ ఆఫీసర్ గా రీజినన్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్ ఎం. పద్మజా దేవి అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి పాల్గొని మాట్లాడారు. 320ఎఫ్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ప్రారంభించారు. రీజనల్ మీట్ కార్యక్రమంలో మూడు జోన్లలోని 10 క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులతోపాటు సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కలర్ ఫుల్ గా బ్యానర్ ప్రజెంటేషన్ ద్వారా వారి యొక్క సేవా కార్యక్రమాలను వివరించారు.రీజినల్ మీట్ లో ములుగు లైన్స్ క్లబ్ కు బెస్ట్ అధ్యక్షుడిగా







లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బెస్ట్ కార్యదర్శిగా లయన్ చుంచు రమేష్,బెస్ట్ కోశాధికారిగా లయన్ ఆడెపు రాజు అవార్డులు అందుకున్నారు వీటితోపాటు ములుగు లయన్స్ క్లబ్ చేసిన కార్యక్రమాలకు తొమ్మిది అవార్డులు వరించాయి.ఫస్ట్ బెస్ట్ మెంబర్షిప్ గ్రోత్,బెస్ట్ క్యాలెండర్ ఈవెంట్స్,బెస్ట్ చైల్ వూడ్ క్యాన్సల్,బెస్ట్ అవేర్నెస్,బెస్ట్ నీడ్ బేసిక్ ఆక్టివిటీ,బెస్ట్ ఎన్విరాన్మెంట్, ఫస్ట్ బెస్ట్ స్క్రబ్ బుక్,బెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్,ఫస్ట్ రీచ్డ్ అవార్డులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు అందుకున్నారు. ఈ సందర్భంగా ములుగు లయన్స్ అధ్యక్షుడు దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..ములుగు లైన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో అవార్డులు ఈరోజు వరించాయని,ఇక ముందు కూడా మేము మరింత బాధ్యతగా సేవా కార్యక్రమం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## కోట గుళ్ళు శివరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ

### ఆలయ పోషకులకు కళ్యాణ పత్రిక అందజేత



గణపురం రూరల్ ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య :ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపే శ్వరాలయం కోటగుళ్లలో ఈనెల 15 ఆదివారం నుండి, 17 మంగళవారం , వరకు మూడు రోజులపాటు నిర్వహించే శివరాత్రి మహో త్సవాలకు అంకురార్పణ జరిగింది. సోమవారం ఆలయ పోషకులు లలిత నర్సిం గ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వరప్రసాద్ లలిత దేవి దంపతులు, డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులకు కళ్యాణ పత్రికను కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అలయ అర్చకులు బూరుగుపల్లి మఠం గంగాధర్, జూలపల్లి నాగరాజు లు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పోషకులకు ఆశీర్వచనాలు అందజేశారు.

## సీఎం కప్ క్రీడల పోటీలు



మల్లంపల్లి, ఫిబ్రవరి 02,(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా, మల్లంపల్లి మండల క్రీడాకారులకు వివిధ గ్రామాల యువతి యువకు లకు సీఎం కప్ గేమ్స్ ను 03-02-2026 మంగళ వారం నాడు ఉదయం 10.00 గంటలకు జడ్ పి హెచ్ ఎస్ మల్లంపల్లి పాఠశాల యందు ఫిజికల్ డైరెక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహిం చి నబడును. కావున మల్లంపల్లి మండలంలోని యువతి,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమా న్ని విజయవంతం చేయగలరాని ఏం ఈ ఓ వజ్జ తిరుపతి తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి యూత్ సంఘాల చేయూత



గీసుగొండ పిబ్రవరి 02 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన తాళ్ళపల్లి సమ్మక్క అనారోగ్యంతో బాధపడుతు ఇటీవలకాలంలో మృతి చెందడం జరిగింది.శాలివాహన యూత్ ఆధ్వర్యంలో రూ.12500 సమ్మక్క కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సాధన యూత్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో తాళ్ళపల్లి ప్రసాద్ ,కుమా రస్వామి , నల్లతీగల నరేష్ , తాళ్ళపల్లి అశోక్ ,రాజు, రాజు,మల్లేష్, చందు,శ్రీనివాస్ ,మహేందర్ ,అశోక్ మరియు శాలివాహన, లక్ష్మీ నరసింహ స్వామి సాధన యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులను నియమించాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 02,మేజర్ న్యూస్ (సూర్య):మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి వివిధ విభాగాలకు నోడల్ అధికారులను నియమించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులకు సూచించారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఆఫీస్ ను కలెక్టర్ సందర్శించి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబందించిన పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికలకు సంబందించి





ఆర్డీవో, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, మున్సిపాలిటీ సిబ్బందికి తగు సూచనలు చేశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్ ను సందర్శించి అధికారులతో మాట్లాడి వారికి పలు సూచనలు ఇచ్చారు.అనంతరం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ని సందర్శించిఅక్కడ నిర్వహించే డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లను పర్యవేక్షించి తగు జాగ్రత్తలను తీసుకోవాల్సిందిగా సంబంధిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న,తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అందజేసిన దరఖాస్తుల సమస్యలను వేగంగా పరిష్కరించండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్

### వివిధ విభాగాలకు చెందిన 79 ఫిర్యాదుల స్వీకరణ

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలు అందజేసిన దరఖాస్తుల సంబంధిత సమస్యలను వేగం గా పరిష్కరించాలని బల్దియా






కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. మొత్తం79 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ , ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ రావు, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ,డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి హెచ్ ఓ రమేష్ ,ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య ,టి ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్ లలో చెత్త వేయకుండా చూడాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

### బట్టల బజార్ బీట్ బజార్ తో పాటు 29 వ డివిజన్ లో క్షేత్ర స్థాయిలో సందర్శన

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 2 ,మేజర్ న్యూస్ సూర్య: డ్రైన్ లలో చెత్త వేయకుండా చూడాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం బీట్ బజార్, బట్టల బజార్ తో పాటు మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని రామన్న పేటలో మేయర్ క్షేత్రస్థాయిలో సందర్శించి రోడ్లు, డ్రైన్ ల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ రోడ్డు పనులను, డ్రైన్ ల నిర్వహణ తీరు తో పాటు కమర్షియల్ చెత్త సేకరణ తీరు ను అధికారులను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ ప్రతి రోజు రెండు సార్లు ఖచ్చితం గా కమర్షియల్ చెత్త ను సేకరించేలా చూడాలని, దుకాణదారులు రోడ్డు పై చెత్త ను వేస్తే పెనాల్టీ లు విధించాలని తెలిపారు. డ్రైన్ లలో చెత్త వేయకుండా చూడాలని, డివిజన్



లో టెండర్ లు పూర్తి అయిన వివిధ పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. కార్యక్రమంలో ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ రవికుమార్ ,డి ఈ మొజామిల్, సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్, గోల్కొండ శ్రీను, ఏ ఈ లు హరికుమార్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు ఎక్స్ అఫిషియోల నుంచి ఆప్షన్ తప్పనిసరి

### వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్: మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం పరోక్ష విధానంలో నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల విషయంలో ఎక్స్ అఫిషియోల నుంచి తప్పనిసరిగా ఆప్షన్ తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు ఏదో ఒక మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల అనంతరం 30 రోజుల్లోగా ఆప్షన్ ఇవ్వని ప్రజాప్రతినిధుల నుంచి ఫిబ్రవరి 11 నుంచి 14 వరకు నోటీసులు జారీ చేసి ఆప్షన్ తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజాప్రతినిధుల నుంచి నిర్ణీత గడువులో ఆప్షన్ తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పిఓలు, ఓపిఓల పాత్ర కీలకం

### కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్:మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో పిఓలు, ఓపిఓల బాధ్యతలు అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పిఓ, ఓపిఓ విధులు నిర్వహించే సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్, ఓటర్ల గుర్తింపు, బ్యాలెట్ బాక్సుల భద్రత, ఓటింగ్ ముగిసిన తర్వాత చేపట్టాల్సిన ప్రక్రియలపై సిబ్బందికి వివరించారు. ఎలాంటి చిన్న తప్పిదాలు చోటుచేసుకోకుండా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, సమస్యాత్మక పరిస్థితుల్లో వెంటనే ఉన్నతాధికా రులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎన్నికల విభాగ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పిఓలు, ఓపిఓలు తదితరులు పాల్గొన్నారు.



# వంద రోజులు పని కల్పించాల్సిందే



### ప్రాధాన్యత పనులకు అవకాశం

### నిర్దేశిత లక్ష్యాలని సాధించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్: ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ 100 రోజుల పని కల్పించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనుల పురోగతి పైన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పీడీ హౌసింగ్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీఓ, ఎంపీవో, ఏ పి ఓ లతో సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్₹ మాట్లాడుతూఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశించిన లక్ష్యా లను చేరుకోవాలని సూచించారు. ఉపాధి పనుల కల్పన లో భాగం గా ఎక్కువ అవసరం గల పనులను గుర్తించి వాటి పైన దృష్టి సారించాలన్నారు. మండల స్థాయి లో ఎంపీడీఓ లు టి ఏ క్లస్టర్ లా వారీగా మీటింగ్ పెట్టుకొని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబెర్స్ భాగస్వామ్యం



చేయాలన్నారు. రైతుల బీడు పొలాల అభివృద్ధి పనులు, పొలాలకు వెళ్లే బాటలు, చెరువులు ,కుంటలలో పూడికతీత, కందకాలు తవ్వడం వంటి పనులను ఉపాధి హామీ పథకం లో చేర్చి ప్రతి గ్రామానికి 75 మందికి తగ్గకుండ కూలీల తో పనిచేయించాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల ల్లో టాయిలెట్స్ నిర్మాణాలు కావాలని, కమ్యూనిటి సోక్ పిట్స్,కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ లక్ష్యాలను సాధించాలని తెలిపారు. మన జిల్లా మన నీరు 2.0 లో భాగం గా తక్కువ ఖర్చు తో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టి వాటిని జె ఎస్ జె బి పోర్టల్ లో అప్ లోడ్ చేయాలన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ కు సంబందించిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే వేసవి కి తాగు నీటి ఎద్దడి రాకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ ఈ ఈ లను కలెక్టర్ ఆదేశించారు సమావేశం లో డిఆర్డిఏ పీడీ వసంత, అదనపు డిఆర్డిఏ లు నూరుద్దీన్, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

---

## బిజెపి పార్టీలో సభ్యత్వం కూడా లేదు

### ఎమ్మెల్యే చేర్చుకున్నట్లు ప్రచారం చేయడం విచారకరం

### బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్

పరకాల, ఫిబ్రవరి 2: పరకాల ఎమ్మెల్యే రేగూరి ప్రకాష్ రెడ్డి ఆదివారం పరకాల పట్టణం 22వ వార్డు నుంచి బీజేపీకి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారని చెప్పుకోవడం పూర్తిగా అవాస్తవమని బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్లో చేరిన వారిలో ఒక్కరికి కూడా బీజేపీలో కనీస సభ్యత్వం కూడా లేదని తెలిపారు. బీజేపీతో ఏ విధమైన సంబంధం లేని వారిని బీజేపీ నేతలుగా చిత్రీకరించి కాంగ్రెస్లో చేర్చుకున్నామని ప్రచారం చేయడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమేనన్నారు.నిజానిజాలు



తెలుసుకోకుండా, రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి ప్రకటనలు చేయడం ప్రజాస్వామ్యానికి తగదని ఆయన హితవు పలికారు. బీజేపీ పార్టీకి పరకాలలో బలమైన క్యాడర్ ఉందని, ప్రజల మద్దతుతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని గాజుల నిరంజన్ ధీమా వ్యక్తం చేశారు.ఇలాంటి అసత్య ప్రచారాలను పరకాల ప్రజలు గమనించి తగిన విధంగా స్పందిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

---

### మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపికకు

## పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

### జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

### సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్

హనుమకొండ, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ సూర్య: మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్





రాణి కుముదిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గ దర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా చిన్నపాటి లోపా లకు కూడా అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్సుకు హనుమకొండ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, ఫిబ్రవరి 2 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను నిర్ణీత గడువులో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో



జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్రజలు వినతి పత్రాలు సమర్పించి తమ సమస్యలను వివరించారు.ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌజింగ్, విద్యుత్, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 91 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు సీరియస్గా పరిగణించి పక్షం రోజుల్లోగా తీసుకున్న చర్యలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ను ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి దరఖాస్తుకు సంబంధించిన పూర్తి వివరాలను డీఆర్ఓకు అందజేయాలని అధికారులకు సూచించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, హాస్టల్స్ను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించాలని ఆదేశించారు. ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయులు, అధ్యాపకుల పనితీరు తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని తెలిపారు.అలాగే హాస్టల్స్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెలను పరిశీలించి, అందులో వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. హాస్టల్స్లో శుద్ధమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం, తాజా కూరగాయలు అందుబాటులో



ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టూడెంట్ వెల్నెస్ కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించి, 8వ తరగతి నుండి 12వ తరగతి వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని తెలిపారు. అలాగే పెండింగ్లో ఉన్న ఆర్టీఐ ఫిర్యాదుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, సంబంధిత శాఖల పీఐఓలతో డీఆర్ఓ ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని సూచించారు. సమావేశంలో హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, డీఆర్డీవో మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

# సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలి

### ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 2 సూర్య మేజర్ న్యూస్ :ములుగు జిల్లా ,వెంకటాపురం మండల కేంద్రంలోని సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కొప్పుల తిరుపతిరావు చేతుల మీదుగా సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్సై కొప్పుల తిరుపతిరావు మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమాజం లో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన






పాత్రపోషిస్తాయని,పత్రికలకు,వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు స్వేచ్ఛ ఉండాలని వారు అన్నారు. ఎవరికీ భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచం గా వార్తలు రాసి సమాజానికి తెలియజేయాల్సిన అవసరం పత్రికలపై ఉంద న్నారు. ప్రజల ఆదరాభిమానాలతో పత్రిక రంగంలో నూతన ఒరవడిని, విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే పత్రికల్లో సూర్యపత్రిక ఒకటి అని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాజీ ఎంపీటీసీ గార్లపాటి రవి సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.సూర్య పత్రిక యజమాన్యానికి సిబ్బందికి ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సీనియర్ రిపోర్టర్ కొండపర్తి గణేష్ సీనియర్ రిపోర్టర్ శుద్ధపల్లి సత్యనారాయణ ,సీనియర్ రిపోర్టర్ దాసరి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రతిభ వెలుగుకు సీఎం కప్ క్రీడలు దోహదం



నడికుడ ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య: సీఎం కప్ క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహద పడుతాయని నడికూడ మండల సర్పంచ్ కూడ్ల మాలహాల్ రావు అన్నారు. సోమవారం నడికూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహద పడుతాయని అన్నారు.సోమవారం నడికూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన హాజరై టాస్ వేసి ప్రారంభించి మాట్లాడారు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచన ఎంతో గొప్పదని,గ్రామాల్లో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని,వారి ప్రతిభను చాటేలా విద్యార్థులు సీఎం కప్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు...మండల,జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించి విద్యార్థులు మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.హనుమంత రావు,మండల పరిషత్ అధికారి మార్గవి రెడ్డి,సీఎం కప్ మండల ఇంచార్జి వెంకన్న,ఉప సర్పంచ్ టి.సంపత్,ఎస్.జి.యఫ్.ఐ సెక్రెటరీ ఆర్.సుభాష్,మండలంలోని వివిధ పాఠశాల నుండి వచ్చిన క్లస్టర్ ఇన్చార్జులు మరియు పీ.డీలు,పీ.ఈ.టీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ లో చేరికల జోరు



పరకాల, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పరకాల పట్టణంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరికల జోరు కొనసాగుతోంది.సోమవారం పరకాల మున్సిపాలిటీ 1వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులుటాటా మాజిక్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ బొచ్చు సంపత్,సోషల్ మీడియా కన్వీనర్ బొచ్చు వరప్రసాద్,బూత్ ఇంచార్జ్ బొచ్చు సుభాష్ లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరికలు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పరకాల మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయకర్త, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిపెల్లి వాసుదేవ రెడ్డి సమక్షంలో జరిగాయి. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ పరకాల పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీనే సరైన వేదిక అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలి

### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

### చెక్ పోస్టులు, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ



భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ సూర్య : ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పరిధిలోని కుందూరుపల్లి, బాంబులగడ్డ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులతో పాటు పోలింగ్ స్టేషన్లను, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్ ను సోమవారం ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ చెక్పోస్టుల వద్ద అమలులో ఉన్న కట్టుదిట్టమైన బందోబస్తు, వాహనాల తనిఖీలు, భద్రతా చర్యలను పరిశీలించారు. అలాగే పోలింగ్ బూత్ల వద్ద చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించి, శాంతిభద్రతలకు భంగం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టి, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ అధికారులను ఆదేశించారు.

## ఫిబ్రవరి 4 న సిఎం కప్పు మండల స్థాయి పోటీలు

మహా ముత్తారం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య: సిఎం కప్పు 2 ఎడిషన్ లో భాగంగా మహాముత్తారం మండలం లో మండల స్థాయి సిఎం కప్పు పోటీలు 4 ఫిబ్రవరి 2026 బుధవారం రోజున మహాముత్తారం మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది. క్లస్టర్ స్థాయి నుంచి గెలిచిన విజేతలకు కబడ్డీ,వాలీబాల్, కోకో తదితర క్రీడలను పి.డి.ల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి విజేతలను జిల్లా స్థాయి కి పంపడం జరుగుతుందని పాల్గొనే క్రీడాకారులు అందరూ క్రీడా స్ఫూర్తి తో ఆడి ఈ పోటీలు విజయవంతం చేయాలి అని మండల అభివృద్ధి అధికారి నిశాంత్, తహసీల్దార్ శ్రీనివాస్, మండల విద్యాధికారి రవీందర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ అభ్యర్థుల రెండో విడత జాబితా విడుదల చేసిన చల్లా

పరకాల, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యం లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రెండో విడతగా 8 వార్డులకు సంబంధించిన బిఆర్ ఎస్ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు.2వ వార్డు – బొచ్చు శ్యామల బాబురావు, 8వ వార్డు – ఆడప రాము, 14వ వార్డు – పడిదెల దీప్తి రాకేష్ రావు. 15వ వార్డు కందుకూరి వేణుగోపాలమూర్తి, 16వ వార్డు బండి సారంగపాణి, 18వ వార్డు రేగూరి కరుణ విజయపాల్ రెడ్డి, 19వ వార్డు – ఏకు బాబు (బొబ్బిలి), 20వ వార్డు పాలకుర్తి గోపి లను ప్రకటించారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపికకు
# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని
### జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
### ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్: మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధ నలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.





ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గ దర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందు గానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ కి క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లు పాల్గొన్నారు

# ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారకులైన
# గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలి

### హనుమకొండలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ, నివాళులు

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ సూర్య: నిజామాబాద్ మేత్రా గ్రామానికి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య మృతికి కారకులైన గంజాయి ముఠాను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన పద్మశాలి సంఘం నేతలు సౌమ్య మృతికి సంతాపకంగా నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం దోషులను గుర్తించి వెంటనే శిక్షించాలని, కుటుంబానికి అండగా నిలబడుతూ, కోటి రూపాయల నగదు వెంటనే అందజేయాలని కోరారు. కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, ఆర్థికంగా అండగా నిలవాలని, గంజాయి ముఠా ఆగడాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సౌమ్య కుటుంబానికి పద్మశాలి కులం అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



తవుటం ఝాన్సీ రాణి రవీందర్ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, రాంపల్లి లింగమూర్తి, టిఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కేదాశి వెంకటేశ్వర్లు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఘోరండ్ల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, పద్మశాలి సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులు బొప్ప శివశంకర్, భద్రకాళి దేవాలయ ధర్మకర్త బింగి సతీష్, సత్యారి సంతోష్, కొంగ వీరస్వామి, గుర్రం కోటేశ్వర్, దేవులపల్లి సదానందం, కోడం రవి ప్రకాష్, బిట్ల వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘాల నేతలు, కులస్తుల పాల్గొన్నారు.







# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల
# గెలుపు తోనే వార్డుల అభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ
### వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఎన్నికల ప్రచారం
### 7,8వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను
### గెలిపించాలంటు ఓటర్లకు విన్నపం



తొర్రూర్ ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ (సూర్య) : కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుతోనే వార్డుల అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి లు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని వారు తెలిపారు.7,8 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటామని వారు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా తొర్రూరు మున్సిపల్ కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కావున తొర్రూరు పట్టణ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి తొర్రూరు పట్టణాభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జీలకర సురేందర్ ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కేతిరెడ్డి సుమలత నరేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంజి విజయ పాల్ రెడ్డి వార్డు నాయకులు గజానంద్, వెలుగు మహేశ్వరి , అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్: బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ కమిషనరేట్లో వివిధ విభాగాల్లో అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తూ సివిల్ ఎస్సైలుగా పదోన్నతి పొందిన వేణుగోపాల్ రెడ్డి, రాజేందర్, పర్వీన్ లు సోమవారం సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అప్పగించిన పనులను సమర్ధవంతంగా పనిచేస్తూ బాధితులకు న్యాయం చేయాలని సీపీ పేర్కొన్నారు

# విద్యార్థులు ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాలి

**బాగా చదివి పరీక్షలకు సిద్ధంగా ఉండాలి**

**మంచి మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలి**

**భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 02,మేజర్ న్యూస్ (సూర్య):విద్యార్థులు ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించి మంచి మార్కులు సాధించి జిల్లాకు మంచి తీసుకురావాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పల్లగుట్ట క్రాస్ వద్ద గల బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం



సందర్శించారు ముందుగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు వారి ప్రిపేరేషన్ ఎలా జరుగుతుందని ఇప్పటివరకు జరిగిన పరీక్షలలో ఎలా మార్కులు వచ్చాయాని, ఏఏ సబ్జెక్టులను ఎంత వరకు చదవడం పూర్తిచేసారు తదితర వివరాలని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి నుండి అస్సలు సమయాన్ని వృధా చెయ్యవద్దని ప్రతీ సబ్జెక్టును క్షుణ్ణంగా చదివి రాబోయే పరీక్షలకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.అనంతరం వంటగది లో వంట సరుకులను, కూరగాయలని పరిశీలించారు.మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలని భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేసారు.మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి భోజనం ఎలా ఉంది, మెనూ ప్రకారం వండుతున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ ఆర్డీవో డి ఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

వరంగల్ , ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ సూర్య: మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు.





సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపిక ప్రక్రియ, ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపిక సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియామావళి పూర్తిగా అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే పూర్తి సమాచారం అందించాలని, పోలింగ్ నిర్వహణ నుండి లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్కు వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ వాసుమతి తదితర అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి



**జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ఉద్యోగులు కృషి చేయాలి**

**కేంద్ర ప్రభుత్వ బ్లాక్ ప్రత్యేక అధికారి టి కిరణ్ రెడ్డి**

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 02మేజర్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు చేరే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ బ్లాకు ప్రత్యేక అధికారి టి కిరణ్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ అధ్యక్షతన గంగారం బ్లాక్ ఆకాంక్షిత మండలం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ బ్లాక్ ప్రత్యేక అధికారి టి.కిరణ్ రెడ్డి మాట్లాడుతూ హెల్త్, ఎడ్యుకేషన్,న్యూట్రిషన్,సానిటేషన్లపై క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు తీసుకుంటున్న చర్యలు, అభివృద్ధి అమలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు చేపట్టే కార్యక్రమాలు మండల పరిధిలోని 12 గ్రామపంచాయతీల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 2 ,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు 5, హెల్త్ సబ్ సెంటర్స్ 3,స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ కేంద్రాలు25,సామ్ కేంద్రాలు7,మ్యామ్ కేంద్రాలు 31ల ద్వారా ప్రజలకు, చిన్నపిల్లలకు గర్భిణీలకు బాలింతలకు మెరుగైన వైద్యం, సేవలు, పౌష్టిక ఆహారం, అందించాలని,నిత్యం ఆరోగ్య శిబిరాలు, మాతా శిశు సంరక్షణ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, ఎలాంటి అసౌకర్యాలు లేకుండా సేవలు అందించాలని సూచించారు .మండల పరిధిలో మండల ప్రజా పరిషత్ స్కూల్స్ 18, జడ్.పి.హెచ్.ఎస్ 1, కేజీ బీవీ 1,ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ స్కూల్స్ 3 విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలకు పక్క మెనో ప్రకారం బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, ప్రభుత్వం నుండి కల్పించే అన్ని సౌకర్యాలు అందించాలని, షెడ్యూల్ ప్రకారం పిల్లలకి వైద్య పరీక్షలు నిర్వహించాలని ,ప్రతి విద్యార్థి యొక్క మానసిక,ఆరోగ్య, స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, ప్రతి విద్యార్థిని విద్యార్థులకు యూనిక్ ఐడి రూపొందించాలన్నారు.అంతేకాకుండా వ్యవసాయ శాఖ రైతులకు సంబంధించిన అన్ని అంశాలపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక స్థితిగతులను బట్టి ఏ పంటలు వేస్తే రైతులు అధిక దిగుబడి లాభాలలో ఉంటారని తెలుసుకొని అందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్, మినిట్స్, తదితర వాణిజ్య పంటలపై దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. మండలంలోని మౌలిక వసతులు సంపూర్ణ అభియాన్ 2.0, కార్యక్రమాలు అన్ని గ్రామాలకు టెలికాం సేవలు, రోడ్ల వసతులు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అధికారులకు తెలిపారు.క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు తీసుకుంటున్న కార్యక్రమాల గురించి జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయనకు వివరించారు. సమావేశం అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి గంగారం మండల క్షేత్ర పర్యటన చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, డిఆర్డిఓ ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్ రాజు, జెడ్పిసిఓ పురుషోత్తం,అన్ని జిల్లా విభాగాల అధికారులు, ఆస్పిషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఫోన్ లేని రైతులకు ఊరట

### సొసైటీ కార్యాలయంలో యూరియా బుకింగ్

### అధికారుల ఆదేశాలతో సొసైటీ సెక్రటరీ ప్రత్యేక చొరవ

గీసుగొండ పిబ్రవరి 02 మేజర్ న్యూస్ (సూర్య): స్మార్ట్ ఫోన్ లేకున్నా రైతులకు యూరియా బుకింగ్ చేస్తామని సొసైటీ సెక్రటరీ కోల ప్రదీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువుల సరఫరాలో పారదర్శకత,వేగం తీసుకురావాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, అధికారుల ఆదేశాలతో గీసుకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వినూత్న చర్యలు చేపట్టి ఆదర్శంగా నిలిచిందన్నారు.స్మార్ట్ఫోన్, ఇంటర్నెట్ సదుపాయం లేని రైతులు యూరియా ఆన్లైన్ బుకింగ్లో ఇబ్బందులు పడకుండా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు.సొసైటీలోనే ఒక సిబ్బందిని నియమించి,మొబైల్ ఫోన్ ద్వారా రైతుల యూరియా బుకింగ్ను నేరుగా నమోదు చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని,రైతులు ఆధార్,రైతు వివరాలు అందజేస్తే వెంటనే ఆన్లైన్లో బుకింగ్ పూర్తి చేసి రసీదు అందిస్తామని తెలిపారు.దీంతో స్మార్ట్ఫోన్ లేనీ రైతులకు పెద్ద ఊరట లభిస్తోందని,ఈ విధానం వల్ల మధ్యవర్తుల జోక్యం తగ్గడంతో పాటు బ్లాక్ మార్కెట్కు అడ్డుకట్ట పడుతోందని అన్నారు.అర్హులైన రైతులకు సమయానికి ఎరువులు అందేలా చూస్తామన్నారు.ముఖ్యంగా వృద్ధులు, చిన్న రైతులు ఈ సేవలనును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా



భవిష్యత్తులో మరిన్ని డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని సొసైటీ సెక్రటరీ కోల ప్రదీప్ తెలిపారు. అధికారుల మార్గదర్శకత్వంలో గీసుకొండ సొసైటీ అమలు చేస్తున్న ఈ విధానం ఇతర సహకార సంఘాలకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.



## రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కలిసిన బీరెల్లి రజిని కుమార్

కాటారం, ఫిబ్రవరి 02, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం చిదినేపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు బీరెల్లి రజిని కుమార్ సోమవారం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను ఎర్ర మంజిల్ లోని ఫైనాన్స్ కమిషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటాం

మల్హార్, ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన రామిడి మొగిలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ సోమవారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ వివిద పార్టీల నాయకులు హజరై మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అధైర్యపడవద్దని





అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్ రావు, తాజా మాజీ సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి రావుల కల్పన మొగిలి, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, పైడాకుల సమ్మయ్య, రావుల ఆంజనేయులు, గట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స.హ చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం

### తహశీల్దార్ నాగరాజు



కాటారం, ఫిబ్రవరి 02, మేజర్ సూర్య న్యూస్: సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజల చేతిలో ఒక బ్రహ్మాస్రమని కాటారం తహశీల్దార్ నాగరాజు అన్నారు.సోమవారం కాటారం మండల తహసిల్దార్ కార్యాలయంలో 2026 యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ నూతన సంవత్సర క్యాలెండర్ ను తహశీల్దార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రంలాగా పనిచేస్తుందని,అవినీతి,అక్రమాలకు తావు లేకుండా సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.పాలనలో పారదర్శకతతో పాటు ప్రభుత్వ అధికారులు జవాబుదారీతనంతో ఉండాలని తహశీల్దార్ అన్నారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ (యుఎఫ్) కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్,సభ్యుడు బూడిద రాజ సమ్మయ్య,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో విద్యకు తీవ్ర అన్యాయం

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్

కాటారం, ఫిబ్రవరి 02, మేజర్ సూర్య న్యూస్: కేంద్ర బడ్జెట్ 2026-27 లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య రంగానికి కేటాయించిన నిధులు పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. విద్యా రంగానికి 1,39289 కోట్ల కేంద్ర బడ్జెట్ లో 2.6% మాత్రమే కేటాయించడం జిడిపిలో ఆరు శాతం ఖర్చు చేయాలనే లక్ష్యానికి చాలా దూరంగా ఉందని వారు విమర్శించారు .పాఠశాల విద్యకు 83,562 కోట్లు మాత్రమే కేటాయించడం గ్రామీణ పాఠశాల పేద కుటుంబాల పిల్లలకు అందుబాటులో పాఠశాలలు లేకుండా చేయడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో వర్గాలు విద్యా హక్కును ఇచ్చి మరింత దూరమయ్యే ప్రమాదమని వారు ఆందోళన వ్యక్తం చేశారు .ఒకవైపు పాఠశాలలు మూసివేత ఉపాధ్యాయులు కొరత సౌకర్యాలు లేని ఉండగా వాటిని తీర్చి ఉద్దేశం బిజెపికి లేదని , ఉన్నత విద్య కోసం కేటాయించిన మొత్తం 55,727 కోట్ల విశ్వవిద్యాలయాలు డిగ్రీ కళాశాలలు పరిశోధన సంస్థ అది వ్యక్తిని పూర్తిగా సరిపోదని తెలిపారు .బిజెపి ప్రభుత్వం పేద



విద్యార్థులకు తీరని అన్యాయం చేసిందని, పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడమే ఈ బడ్జెట్ లక్ష్యమని వారు అన్నారు. వెంటనే కొఠారి కమిషన్ చెప్పిన లెక్కల ప్రకారం 35 శాతం నిధులు కేటాయించాలని లేనిపక్షంలో భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాటారం డివిజన్ కమిటీ పాల్గొన్నారు.

# పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంపై శ్రద్ధ

## కుటుంబానికి సమయం కేటాయించాలి

## జిల్లా ఎస్పీ సంకీర్త్

భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్:పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని కుటుంబానికి సమయం కేటాయించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం పాటు కర్తవ్య నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ రిటైర్డ్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సేవలు అత్యంత కఠినమైనవని, కుటుంబ





సౌకర్యాలను పక్కనబెట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రత్యేకతగా పేర్కొన్నారు. అనేక ఒత్తిడులు, సవాళ్ల మధ్య విధులను సమర్థవంతంగా నిర్వహించిన రిటైర్డ్ అధికారుల సేవలు ప్రశంసనీయమని అన్నారు.పదవీ విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో మరింత సమయం గడిపి సంతృప్తికరమైన జీవితం గడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మైసయ్య సివిల్ ఎస్సై భూపాలపల్లి, పాపయ్య హెడ్ కానిస్టేబుల్ స్పెషల్ బ్రాంచ్, భూపాలపల్లి శంకరయ్య ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ హెడ్ క్వార్టర్స్, భూపాలపల్లి లను ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ అధికారులకు వారి కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేసి వారి విశిష్ట సేవలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ రత్నం, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాది రెడ్డి, రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్ల లో భాగంగా జిల్లా ఎస్పీ సంకీర్త్ తనిఖీలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్:మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన కుందూరుపల్లి, బాంబులగడ్డ చెక్పోస్టులతో పాటు పోలింగ్ స్టేషన్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్పోస్టుల వద్ద అమలులో ఉన్న కట్టుదిట్టమైన బందోబస్తు, వాహనాల తనిఖీలు, భద్రతా చర్యలను ఎస్పీ సమీక్షించారు. అలాగే పోలింగ్ బూత్ల వద్ద చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి, శాంతిభద్రతలకు భంగం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు సీఐ దొమ్మాటి నరేష్



కుమార్ గౌడ్ ఎస్సై మచ్చ, సాంబమూర్తి తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధి పథకం పేరు మార్పుపై

# నేడు కాంగ్రెస్ ధర్నా

### కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని

### విజయవంతం చేయాలి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య



మల్హార్, ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య : కేంద్ర ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకాన్ని రద్దు పరిచి దాని స్థానంలో విబిజి రామ్ జి అనే పథకాన్ని తీసుకు రావడం పట్ల నిరసన చేపట్టాలని ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టే నిరసన ఆందోళన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ ఆందోళన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి02,మేజర్ న్యూస్ (సూర్య ):రాబోయే మున్సిపాలిటి ఎన్నికల్లో 2వ వార్డులో బీఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గుర్రం శంకర్ అలాగే 5 వ వార్డులో చల్ల రమ్య రఘురెడ్డి గెలుపు కొరకు శివునిపల్లి ఇంచార్జీలు మారపాక రవి, ఆకుల కుమార్, మాచర్ల గణేష్, వార్డు ఇంచార్జీలు కుర్ర రాజేందర్ నాయక్, వీరస్వామి, చల్ల చందర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సంర్భంగా అభ్యర్థులు గుర్రం శంకర్, చల్ల రమ్య రఘురెడ్డి లు వీధి వీధినా తిరుగుతూ తమకు ఒక్క అవకాశం ఇస్తే వార్డులను అభివృద్ధి చేసి చూపిస్తామని ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు.తమను ఆశీర్వదించి గెలిస్తే వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుర్రం చిట్టీ బాబు, గుర్రం ఏసుబాబు బీఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# నీరుకుళ్ళ స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఒకరి మృతి నలుగురికి తీవ్ర గాయాలు

ఆత్మకూరు ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్ (సూర్య): మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకుని తిరిగి వస్తున్న క్రమంలో ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ క్రాస్ రోడ్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం ఆత్మకూర్ సీఐ ఆర్ .సంతోష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలానికి చెందిన బోడ శేఖర్, బుర్ర శివ, దైత అనిల్, యామనగంటి వెంకన్న, జీల్ల ప్రవీణ్ తో పాటు మరి కొంత మంది కలిసి ఆదివారం మేడారం జాతరకు వెళ్లారు. వనదేవతలను దర్శించుకొని సోమవారం ఇంటికి వస్తుండగా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ క్రాస్ రోడ్ వద్ద ఆగి ఉన్న టిప్పర్ను బలంగా ఢీ కొట్టిన ట్రాలీ డ్రైవర్ పక్క కూర్చున్న బోడ శేఖర్ (28) అక్కడికక్కడే మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి 108 లో వరంగల్ ఎంజీఎం కు తరలించి, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ సంతోష్, ఎస్సై తిరుపతి తెలిపారు.








## ఈనెల 4వ తేదీన మండలంలో సీఎం కప్ క్రీడా పోటీలు

కాటారం, ఫిబ్రవరి 02, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ పాఠశాలలో ఈనెల 4వ తేదీన 9 గంటల 30 నిమిషాలకు సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో అడ్డూరిబాబు, ఎంఈఓ శ్రీదేవి సోమవారం ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని కాటారం, చింతకాని, రేగులగూడెం క్లస్టర్ కు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులు సమయపాలన పాటించి క్రీడా సామాగ్రితో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. క్రీడ పోటీలపై సందేహాలు ఉంటే పీడీలు గురు సింగ్, విజయలక్ష్మి, రమేష్, మజీం లను సంప్రదించాలని కోరారు.

## కాళేశ్వరం-అన్నారం మీదుగా చెన్నూరుకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభించాలి

మహాదేవపూర్. ఫిబ్రవరి 2.మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం నుంచి పలుగుల, మద్దులపల్లి, చంద్రుపల్లి, అన్నారం మీదుగా చెన్నూరుకు ప్రతిరోజూ మూడు ట్రిప్పుల ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని ఆయా గ్రామాల సర్పంచులు ఆర్టీసీ అధికారులను కోరారు.ఈ మేరకు వారు మంచిర్యాల జిల్లా ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలతను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆయా గ్రామల ప్రజలకు రవాణా సౌకర్యం అత్యంత అవసరమైందని, విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచులు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత సానుకూలంగా స్పందిస్తూ, విషయాన్ని డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చినట్లు సర్పంచులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలుగుల సర్పంచ్ విజయలక్ష్మి, మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత, చంద్రుపల్లి సర్పంచ్ గురుసింగ బాపు, అన్నారం సర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.



## టైర్ పేలి ఆటోబోల్తా ఇద్దరికీ గాయాలు

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 02,మేజర్ న్యూస్ (సూర్య):టైర్ పేలి ఆటో బోల్తా పడినసంఘటన జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో చోటుచేసు కుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలానికి చెందిన ఎమ్ డి ఖాసీం, ఎమ్ డి రషీద్ మరో ముగ్గురు కలసి జనగాం జిల్లా జాఫర్గడ్ మండలం (ఐ) తమ్మడపల్లికి సోమవారం అంత్యక్రియలకు వెళ్తున్న క్రమంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి శివునిపల్లి పరిధిలోని గిరిజన ఆశ్ర మ పాఠశాల వద్ద ఆటో ముందు టైర్ పెలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భాధితులలో ఖాసీం కు ఎడమ చేయి విరగగా, రహీద్ కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని పాలకుర్తి 108 అంబులెన్సు లో ఈఎంటి శివక్రిష్ణ ప్రథమ చికిత్స అందిస్తూ మెరుగైన చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు.ఈ సందర్బంగా 108 సిబ్బంది పైలట్ రాజకుమార్ ను, ఈఎంటి శివక్రిష్ణను బాధిత కుటుంబ సభ్యులు అభినందించారు.



## విద్యారంగాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్

### పసుల వినయ్ కుమార్

భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 2.6 శాతం మాత్రమే నిధులు కేటాయించడం బాధ్యతారహితమని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పసుల వినయ్ కుమార్ విమర్శించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిడిపిలో 6 శాతం విద్యపై ఖర్చు చేస్తామని నూతన జాతీయ విద్యా విధానంలో చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఆ మేరకు నిధులు కేటాయించలేదన్నారు. స్కాలర్షిప్లు, ఉపాధ్యాయ నియామకాలు, ఫీజుల నియంత్రణపై నిర్లక్ష్యం వహించిందని, వెంటనే బడ్జెట్ను సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.



## జిల్లా సోషల్ టాలెంట్ టెస్టులో రెండవ స్థానంలో నిలిచిన రింషా



మహాదేవపూర్ ఫిబ్రవరి 2.మేజర్ న్యూస్ సూర్య: జిల్లా స్థాయిలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్టులో మహాదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుచున్న విద్యార్థిని ఎండీ రింషా రెండవ స్థానంలో నిలిచింది.రెండవ స్థానం లో నిలిచిన రింషా కు నగదు బహుమతిగా 1500వందల రూపాయలు అందించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే టాలెంట్ టెస్టుకు రింషా ఎంపికయ్యిందని నిర్వాహకులు తెలిపారు. ఎండీ. రింషా రాష్ట్ర స్థాయి ఎంపిక పట్ల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు.జి శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పి. సరిత, ఎం మధు, పి.సుధారాణి. డి. సరితాదేవి, ఎండీ ఓలిపాషా, జి. శ్రీనివాస్, పి వసుధప్రియ, ఇ. వీరేశం, పి. సమ్మయ్య, బి. లీలారాణి, జి. రజిత, ఎండీ షహీదాబేగం, టి. ప్రసూనారాణి,జి. పూర్ణిమ, ఎం. దీపిక,ఎం. ఆంజనేయులు, ఎండీ అజమత్ పాషా, అనూషలు అభినందించారు.

# పన్ను బకాయిల వసూళ్ల పై దృష్టి సారించండి



### బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్

### టిపిబిఓలు చైన్ మెన్ లకు బిల్ నౌ లో శిక్షణ ఇవ్వాలి

### ప్రతి రోజు రూ.50 లక్షల పన్ను వసూళ్లు చేపట్టాలి


వరంగల్ టౌన్, ఫిబ్రవరి 2 ,మేజర్ న్యూస్ సూర్య: నగర పరిధి లోని పన్ను బకాయిల వసూళ్ల పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమ అనంతరం వివిధ విభాగాల అధికారుల తో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని సమర్ధవంతం గా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు బిల్ నౌ లో చైన్ మెన్ లతో పాటు నూతనంగా బాధ్యతలు చేపట్టిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లకు శిక్షణ ఇవ్వాలని, ఇంజనీరింగ్ అధికారులు గ్రీవెన్స్ లో వచ్చిన నల్లా లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. వీధి దీపాలకు సంబంధించిన సమస్యలను వారం లోగా క్లియర్ చేయాలని, నల్లా పన్నుల పెండింగ్ బిల్లులు వసూలు చేసే క్రమం లో భాగం గా ఫోన్ ద్వారా సమాచారం అందజేసి చెల్లించేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. రెవెన్యూ సిబ్బంది ప్రతి రోజు కనీసం రూ.50 లక్షలు వసూళ్లు చేపట్టాలని, శని, ఆది వారాలలో కూడా క్షేత్ర స్థాయిలో పన్నులను సేకరించాలన్నారు. రాబోవు రెండు మాసాలు సెలవులు లేకుండా వసూళ్లపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. నగర పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు చెల్లించాల్సిన పన్ను బకాయిలను వసూలు చేసేలా డిప్యూటీ కమిషనర్ లు ప్రత్యేక దృష్టి సారించాలని ఇందు కోసం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు సమాచారం అందజేసి పన్ను వసూళ్లు చేయాలని అన్నారు నగరం లో ఉన్న సెల్ టవర్ ల బకాయిలు రూ. 6 కోట్ల 50 లక్షల వరకు పెండింగ్ లో ఉన్నాయని అట్టి వసూళ్లను సంబంధిత ఏజెన్సీ లనుండి వసూలు చేయాలని, రాబోవు 2 నెలల పన్ను వసూళ్లను చేపట్టడానికి వీలుగా ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి వసూళ్లు చేపట్టేలా చూడాలని తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల తీరు ఆశాజనకం గా లేదని అట్టి వసూళ్ల పై దృష్టి సారించాలని, 25 శాతం పెనాల్టీ మాఫీ ప్రక్రియను వేగవంతం గా చేపట్టి వాటి బకాయిలు చెల్లించేలా చూడాలని అన్నారు. ఆర్ ఐ లు రూ.50 వేలకు పైబడి బకాయిలు ఉన్న వారి జాబితాను తయారు చేసుకొని వాటి పై ప్రత్యేక దృష్టి సారించి వసూలు చేపట్టాలని కమిషనర్ ఆర్ ఐ లకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ రావు, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ,డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి హెచ్ ఓ రమేష్,ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య,టి ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాచారం లో శ్రీపాద స్మారక మెగా టోర్నమెంట్

### క్రికెట్, వాలీబాల్, షటల్ క్రీడా పోటీలు

### మొదటి సారిగా ఉమ్మడి కరీంనగర్ - వరంగల్ జిల్లాల స్థాయిలో

మల్హర్, ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య : ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు మండలంలోని నాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీపాద స్మారక మెగా టోర్నమెంట్ ను ఫిబ్రవరి 10 నుండి మార్చి 02 వరకు క్రికెట్, వాలీబాల్, షటల్ ఉమ్మడి కరీంనగర్ - ఉమ్మడి వరంగల్ జిల్లాల స్థాయి మెగా టోర్నమెంట్ పోటిలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తీర్థాల సంతోష్, బానోత్ నాగేంద్ర బాబు, బండారి క్రాంతి, బండారి శ్రీకాంత్ లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడ నైపుణ్యాలను వెలికితీసి అసాంఘిక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండేందుకు క్రీడలు దోహద పడుతాయనే సదుద్దేశంతో మెగా టోర్నమెంట్ పోటిలను నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రికెట్ మొదటి బహుమతి రూ 50,116/- ద్వితీయ రూ 20126/-వాలీబాల్ మొదటి బహుమతి రూ 50,116/- ద్వితీయ 20,116/-షటిల్ మొదటి బహుమతి రూ 30,116/-ద్వితీయ 15,116/- అందజేయనున్నట్లు తెలిపారు. అసక్తి కల్గిన క్రీడాకారులు ఎంట్రీ ఫీజ్ రూ 2వేలు చెల్లించి ఫిబ్రవరి 5 లోపు టీం వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. క్రీడా కారులకు భోజన సదుపాయం కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివరాలకు సెల్ నెంబర్ 7995201961, :



9542263042,8096357420, : 7660919995 సంప్రదించవలసిందిగా తెలియజేశారు.



## వార్డు ప్రజలకు అండగా గంట కళావతి

### 12వ వార్డులో జోరుగా బిఆర్ఎస్ ప్రచారం



పరకాల, ఫిబ్రవరి 2,: పరకాల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 12వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గంట కళావతి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆమె ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ తమకే ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో భాగంగా వార్డులో అనారోగ్యంతో ఉన్న కుటుంబాన్ని పరామర్శించిన ఆమె, ఎప్పుడూ వార్డు ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గంట కళావతి చేపడుతున్న ప్రచారానికి వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. మీకు మా పూర్తి సహకారం ఉంటుంది.. గెలుపు మీదే అంటూ ఓటర్లు హామీ ఇస్తున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ గెలుపు ఖాయమని వార్డు ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## అంత్యక్రియలకు రూ.10వేలు ఆర్థిక సాయం



గీసుగొండ ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన మట్టేవాడ రవి అనారోగ్యంతో మృతి చెందారు.మృతుడి అంత్యక్రియల సహాయార్థం ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం పంపగా మనుగొండ గ్రామ సర్పంచ్ పేర్ల శ్రవణ్ నేరుగా మృతుని ఇంటికి వెళ్లి రవి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామ్రాజ్యం శంకర్,వార్డు సభ్యులు రజినీకాంత్, ఉదయ్, చిరంజీవి,మాజీ సర్పంచ్ కనకయ్య, వికాస్, రాంబాబు ,రాజ్ కుమార్,బొంద్యాలు, పరమేష్, కమలాకర్ ,సురేష్ ,సుధాకర్,అశోక్,రవి,రాజు,మల్లేష్ తో పాటు పలువురు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# పాఠం చెప్తూనే ఆగిన గుండె

- ఆసుపత్రికి తరలింపు
- మృతి చెందినట్లుగా నిర్ధారించిన వైద్యులు
- కన్నీటి పర్యంతమైన కళాశాల యాజమాన్యం,విద్యార్థులు



కమలాపూర్ జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంజెపి బాలుర కళాశాలలో విషాదం చోటుచేసుకుంది. పాఠం బోధిస్తూనే లెక్చరర్ నన్నబోయిన శ్రీశైలం ఒక్కసారిగా కుప్పకూలారు. వెంటనే ప్రైవేట్ వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స అందించడం కోసం హనుమకొండ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. గురువు మృతి వార్త తెలియడంతో కళాశాల యాజమాన్యం, విద్యార్థులు ఒక్కసారిగా కన్నీటి పర్యంతమయ్యారు. నిమిషం వరకు మాతో నవ్వుతూ ఉన్న గురువు లేడని విద్యార్థులు బోరున విలపిస్తున్నారు. శ్రీశైలం కాలేజీ ప్రారంభం నుండి సివిక్స్ లెక్చరర్ గా పని చేస్తున్నారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు,ఒక కూతురు ఉన్నారు.

## ఆశీర్వదించండి సేవకుడిగా పని చేస్తా

### - 14వ వార్డ్ బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి భూస శిరీష-రాజు



నర్సంపేట ఫిబ్రవరి 02, సూర్య (మేజర్ న్యూస్) నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డ్ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే నిరంతరం ప్రజల్లోనే ఉంటూ వార్డ్ అభివృద్ధి కోసం సేవకుడిగా పనిచేస్తానని బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి భూస శిరీష-రాజు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రజలు గుర్తుకు వచ్చే నాయకులను నమ్మవద్దని,ప్రజా సమస్యలు తీర్చే వారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు.తనకు డబ్బుల మీద ఆసక్తి లేదని, ప్రజలకు సేవ చేయాలనేదే తన అభిమతమన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవకుడిగా పని చేస్తానని అన్నారు.

## సీఎం కప్ పోటీలను ప్రారంభించిన తహసీల్దార్ వివేక్



కేసముద్రం,ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ జోన్స్ హైస్కూల్ లో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను సోమవారం కేసముద్రం మండల తహసీల్దార్ జి.వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వివేక్ మాట్లాడుతూ... మండల స్థాయిలో సీఎం కప్ ఆడే క్రీడాకారులు మంచి ప్రతిభను కనపరిచి నియోజకవర్గ,జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించా లని అన్నారు. అనంతరం కబడ్డీ, ఖో ఖో, అథ్లెటిక్స్, వాలీబాల్ తదితర గేమ్స్ నిర్వహించారు. క్లస్టర్ లెవెల్ లో క్రీడాకారులు మండల స్థాయిలో 150 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జీ ప్రధానోపాధ్యా యులు లాల్ బహుదూర్, ఎస్ ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్ సీనియర్ ఉపాధ్యాయులు డాక్టర్ కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, దామల్ల విజయ చందర్, కే.పద్మ, స్రవంతి, విజయనిర్మల,తారక, వీరన్న, వెంకన్న, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి ఎల్లప్పుడూ సేవకురాలిగా ఉంటా

### - కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి బానోత్ పార్వతీ చిన్నా నాయక్
### - 10వ వార్డు ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ శ్రేణుల ముమ్మరంగా ప్రచారం



మరిపెడ,ఫిబ్రవరి 02,మేజర్ న్యూస్(సూర్య):తనకు కౌన్సిలర్ గా ఒక్కసారి అవకాశం ఇవ్వండి సేవకురాలిగా ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి బానోత్ పార్వతీ చిన్నా నాయక్ అన్నారు. సోమవారం ఆమె మున్సిపాలిటీ లోని 10వ వార్డులోని మరిపెడ ఎస్సీ కాలనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముమ్మరంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా పార్వతీ చిన్నా మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ వల్లనే వార్డు అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, ఉచిత బస్ ప్రయాణం ప్రవేశపెట్టి మహిళా అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో అమృనాయక్ ఇదయ,రామస్వామి, చంద్రయ్య,ఆటో రాములు, యూత్ అధ్యక్షులు రంజిత్, గుగులోత్ మోహన్, ఇస్లావత్ రమేష్,సందీప్, శ్రీకాంత్,బానోత్ నరేష్, గూగులోత్ బాధ,బానోత్ మల్సూర్,బానోతు ఏరియా, బానోతు సుక్య,భూక్య నాగ, ఎస్సీ కాలనీ పెద్దలు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న నవీన్ కుటుంబాన్ని పరామర్శించిన నెల్లుట్ల సర్పంచ్

### - నర్సింగ రామకృష్ణ



లింగాలఘణపురం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన పేరబోయిన యాదయ్య కుమారుడు నవీన్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, సోమవారం నాడు నవీన్ కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించారు. నవీన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సర్పంచ్, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు గ్రామ ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు వేల్పుల శోభారాణి, గొరిగే సందీప్, నాయకులు పేరబోయిన చంద్రయ్య, పేరబోయిన మహేందర్ మరియు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

### - ఆలయ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు



ఖానాపూరం ఫిబ్రవరి 02, సూర్య (మేజర్ న్యూస్) శ్రీ స్వయంభు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ పగడాల వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని ఆహ్వానించిన ఆలయ కమిటీ చైర్మన్, మరియు కమిటీ సభ్యులు ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలోని ప్రఖ్యాత ,ప్రాచీన ఆలయం శ్రీ పగడాల వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఒడిసిఎంస్ ఛైర్మెన్ రామస్వామి నాయక్ మాజీ ఎంపీపీ,ప్రకాష్ రావు,సర్పంచ్లు, వెంకన్న,మండల పార్టీ నాయకులు ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు

## శంకర్ కుటుంబానికి లక్ష ఎనిమిది వేల రూపాయలను అందజేత

### - సర్పంచ్ దాసరి రమేష్, గ్రామస్తులు.



ఖానాపురం ఫిబ్రవరి 02, సూర్య (మేజర్ న్యూస్) ఖానాపురం గ్రామానికి చెందిన తూనం శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందగా శోకసముద్రంలో ఉన్న కుటుంబానికి ఖానాపురం గ్రామస్తులు, యువత అండగా నిలబడి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిధి 1,08001 రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును స్థానిక సర్పంచ్ దాసరి రమేష్ గ్రామస్తులతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్ అజహర్, వడ్డే రాజశేఖర్, జాకీర్ హుస్సేన్, డెంకల వెంకటేశ్వర్లు, మచ్చిక అశోక్ గంగాపురం రమేష్, ముదుసు రమేష్,వడ్డే వెంకటేష్, రామస్వామి, దేవా, నరేష్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి రగ్బీ క్రీడా పోటీలకు ఎంపికైన
# గీతాంజలి డీజీ స్కూల్ విద్యార్థి అక్షిత్

- అభినందించిన గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వ్యవస్థాపకులు
- డా,వేములపల్లి సుబ్బారావు



నర్సంపేట ఫిబ్రవరి 02 సూర్య ( మేజర్ న్యూస్) : నర్సంపేట గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థి అక్షిత్ జాతీయ స్థాయి కి ఎంపిక వివరాలలోకి వెళితే జనవరి 22వ తేది నుండి 24వ తేది వరకు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్జిఆఫ్ఐ అండర్ 14 సంవత్సరాల బాలుర రగ్బీ క్రీడా పోటీల్లో వరంగల్ జిల్లా రగ్బీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఉత్తమ ప్రతిభ కనబరచి వరంగల్ జిల్లా జట్టు ద్వితీయ స్థానం గెలుపొందడంలో కీలక పాత్ర పోషించి జాతీయ స్థాయి రగ్బీ క్రీడా పోటీలకు సెలెక్ట్ అయిన గీతాంజలి డీజీ స్కూల్ విద్యార్థి గుగులోతు అక్షత్ ను గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఢ వ్యవస్థాపకులు డా,,వేములపల్లి సుబ్బారావు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ఢవ్యవస్థాపకులు డా,,వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ క్రమ శిక్షణ గల విద్యార్థులుగా అభివృద్ధి చెందడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని, మా యొక్క పాఠశాలలలో విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో క్రీడలను కూడా ప్రోత్సహిస్తున్నామనిలి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గీతాంజలి డీజీ స్కూల్ ప్రిన్సిపల్ కొత్తపల్లి ప్రవీణ్ కుమార్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు యాట రవికుమార్, మాదాసి అజయ్ కుమార్, వర్స అఖిల, మద్దెల సంధ్య , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లోని ఎత్తైన అర్మాకొండ
# శిఖరంపై త్రివర్ణ పతాకం

- పర్వతారోహణ చేసిన భూక్యా యశ్వంత్
- భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఎత్తైన శిఖరాలను అధిరోహించడమే లక్ష్యం

మరిపెడ,ఫిబ్రవరి 02,మేజర్ న్యూస్(సూర్య): ఆంధ్రప్రదేశ్‌లోని ఎత్తైన అర్మా కొండ (జింధగడ శిఖరం) పర్వతంపై భారత త్రివర్ణ పతాకం ఎగిరింది. తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం భూక్యాతండాకు చెందిన భూక్యా రామ్మూర్తి-జ్యోతి దంపతుల కుమారుడు యశ్వంత్ ఆంధ్రప్రదేశ్‌లోని ఎత్తైన అర్మా కొండ (జింధగడ శిఖరం) పర్వతాన్ని ఆదివారం రాత్రి అవలీలగా అధిరోహించారు. ఈ యాత్ర అతని పర్వతారోహణ ప్రయాణంలో మరో ప్రధాన మైలురాయిని సూచిస్తుంది. పర్వతారోహకుడు యశ్వంత్ భారతదేశంలోని 28 రాష్ట్రాలలోని ఎత్తైన శిఖరాలను మరియు ఏడు ఖండాల్లోని ఏడు శిఖరాలను అధిరోహించాలనే అంకితభావంతో కూడిన లక్ష్యంతో యశ్వంత్ ఉన్నాడు,సాహసం, క్రమశిక్షణ మరియు పట్టుదల ద్వారా యువ భారతీయులను ప్రేరేపించడమే లక్ష్యంగా యశ్వంత్ దేశవ్యాప్తంగా ఎత్తైన పర్వతారోహణ ప్రచారంలో భాగంగా అర్మా కొండ యాత్ర జరిగింది. ఈ విజయంతో యశ్వంత్ ఇప్పుడు అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్,మిజోరం, త్రిపుర,అస్సాం,రాజస్థాన్ మరియు ఒడిశాలోని ఎత్తైన శిఖరాలను అధిరోహించారు. 28 స్టేట్స్ హై పాయింట్స్ ఛాలెంజ్‌ను పూర్తి చేసే దిశగా తన స్థిరమైన పురోగతిని కొనసాగిస్తున్నారు. యశ్వంత్ అనేక సవాలుతో కూడిన అంతర్జాతీయ ఎత్తైన యాత్రలను విజయవంతంగా పూర్తి చేశాడు,వాటిలో దక్షిణ ఆఫ్రికా టాంజానియాలోని కిలిమంజారో పర్వతం (5,895 మీటర్లు),రష్యాలోని మౌంట్ ఎల్బ్రస్ (5,642 మీటర్లు),ఆస్ట్రేలియాలోని మౌంట్ కోస్సియుస్కో (2,228 మీటర్లు),నేపాల్ లోని మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ (5,364 మీటర్లు), లడఖ్ లోని మౌంట్ కాంగ్ యాట్సే 2 (6,250 మీటర్లు), అరుణాచల్ ప్రదేశ్ లోని మౌంట్ గోరిచెన్ (6,488 మీటర్లు) ఎత్తైన పర్వతాన్ని అతి పిన్న వయస్కుడు యశ్వంత్ విజయవంతంగా అధిరోహించాడు. ఈ విజయవంతమైన అధిరోహణ తర్వాత తన ఆలోచనలను పంచుకున్న యశ్వంత్,అంకితభావం, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, బలమైన మానసిక ఓర్పు యువ భారతీయులు పర్వతారోహణ,సాహస క్రీడలలో అసాధారణ లక్ష్యాలను సాధించడంలో సహాయపడతాయనే తన నమ్మకాన్ని ప్రతి శిఖరాగ్ర సమావేశం బలపరుస్తుందని యశ్వంత్ పేర్కొన్నాడు. జాతీయ,అంతర్జాతీయ పర్వతారోహణ లక్ష్యాలను సాధించడానికి,అత్యున్నత శిఖరాలపై భారతదేశానికి గర్వంగా ప్రాతినిధ్యం వహించడానికి దగ్గరగా వెళుతున్నప్పుడు రాబోయే యాత్రలకు సన్నాహాలను కొనసాగిస్తున్నట్లు యశ్వంత్ తెలిపారు.



# ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం తనిఖీ

- కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యా సాగర్
- డిప్యూటీ పారమెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి





దంతాలపల్లి,ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని కుమ్మరుంట్ల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కుసుమ విద్యా సాగర్,డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి లు సోమవారం తనిఖీ చేశారు.వైద్య సిబ్బంది,రోగులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఉపకేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును బలోపేతం చేయడానికి అవసరమైన సూచనలు ఇచ్చారు.సాధారణ ప్రసవాల కోసం ఏఎన్‌సీ లబ్ధిదారులను చైతన్యపరిచి,దంతాలపల్లి పీహెచ్‌సీకి సకాలంలో రెఫరల్ చేయడం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్సిడి స్క్రీనింగ్,ఏబిహెచ్ఏ ఫాలో-అప్‌లు ఆమోదించబడిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం వైద్య శిబిరాల నిర్వహణ, ఫీల్డ్‌లో మొత్తం సర్వీస్ డెలివరీని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎంఎల్హెచ్పిమహేశ్వరీ, ఏఎన్ఎంలు సుబద్ర, అనూష,ఆశావర్కర్లు స్వరూప, సమత పాల్గొన్నారు.

# టీఎస్ సీపీఎస్ ఈయు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

- సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింపజేయాలని డిమాండ్



కేసముద్రం,ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ నందు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవిచంద్ర మాట్లాడుతూ.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని, ఉద్యోగ విరమణ పొందిన సీపీఎస్ ఉద్యోగుల పెన్షన్ ఆసరా పెన్షన్ల కంటే తక్కువగా వస్తుందని, ఉద్యోగులు ప్రభుత్వం జమ చేసిన సొమ్ము స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడం వలన స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గులకు అనుగుణంగా సీపీఎస్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం పాత పెన్షన్ స్కీమ్ ను ప్రవేశపెట్టి సీపీఎస్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈ.భాస్కర్, జిల్లా బాధ్యులు వై.అశోక్, జి.యాదగిరి,బి.రాములు, రఫీ పాషా,రఘు ప్రసాద్, రత్న కుమారి, పద్మ,వెంక టేశ్వర్లు,మోహన కృష్ణ , కృష్ణ, భాస్కర్ రావు, రోజా రాణి, శ్రీలత,స్వప్న,దీపిక తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు
## - కుమ్మరి కుంట్ల నాగన్న



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 02మేజర్ న్యూస్): ఈ నెల 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి కుంట్ల నాగన్న అన్నారు.సోమవారం బిల్డింగ్ రంగం అడ్డాల దగ్గర విస్తృతంగా కరపత్రాలు పంచుతూ ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరుగుతుందని అన్నారు.బిజెపి తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, వి బి జి రామ్ బిల్లును రద్దుచేసి,పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, విత్తన, విద్యుత్ చట్టాల సవరణ ఉపశమించుకోవాలని భవనిర్మాణ కేంద్ర చట్టం 1996 అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టం 1979 లను కాంటాక్ట్ కార్మికుల చట్టం 1970 లను పకడ్బందీగా అమలు చేయాలని,కార్మికులందరికీ కనీస వేతనం రూ, 26వేలు ఇవ్వాలని కార్మిక సంఘాల ప్రతినిధులతో వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని నియమించాలని, బోర్డు నిధులు ద్వారకాకుండా కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెట్టాలి ప్రమాద మరణానికి రూ,10 లక్షలు సహజ మరణానికి ఐదు లక్షలు దాన సంస్కరణకు ఖర్చులకు లక్ష రూపాయలు ఇవ్వాలని అన్నారు.కనీసం పెన్షన్స్ సౌకర్యం నెలకు రూ, 9వేలు ఇవ్వాలని,కేంద్ర చట్టంలో స్కాలర్షిప్, గృహసతి అడ్డాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని,2009లో నమోదు చేసుకున్న కార్మికుల కార్డులు వెంటనే రెన్యువల్ చేయాలని, ఈశ్వరం గుర్తింపు కార్డులు, భవనిర్మాణ కార్మికులందరికీ అందజేయాలని కోరారు.కార్మికులకి అవసరంలేని చిప్స్ హెల్త్ టెస్టర్ రద్దు చేయాలనే డిమాండ్ల తో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భవనిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు గార కోటేశ్వరరావు,శంకర్, రాము,వెంకన్న, యాకయ్య, వీరన్న, సర్వం సమ్మయ్య, ఈసుబ్, శ్రీను, యాకుబు,రాములు, బాలు, బిచ్చు, శంకర్, వెంకన్న,రాజు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మున్సిపల్ ఎన్నికల కార్యాలయం ప్రారంభం



కేసముద్రం,ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మహబూబా బాద్ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో సోమవారం బీజేపీ మున్సిపల్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యకర్త లతో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో వల్లభ వెంకటేశ్వర్లు మాట్లాడు తూ... కేసముద్రం మున్సిపాలిటీ లో పార్టీ కార్యకర్తలు పార్టీ టిక్కెట్ ఎవ్వరికీ ఇచ్చిన ఐక్యతతో ఒక్క తాటి పైకి వచ్చి 16 వార్డులలో బీజేపీ అభ్యర్థులను గెలిపించి, మున్సిపల్ కార్యాలయం పై బీజేపీ జెండా ఎగుర వేయాలని పిలుపు నిచ్చారు.పార్టీ నిర్దేశించిన కార్యాచరణను క్షేత్రస్థాయి లో అమలు చేయాలని, ఎన్నికల ప్రచారంలో కార్య కర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచే యాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే పట్టణాలు, నగరాల అభివృద్ధి సాధ్యమనే అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు పొదిల నరసింహ రెడ్డి, జిల్లా నాయకులు తుంపిల్ల శ్రీనివాస్,వోలం శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్ , మున్సిపల్ కన్వీనర్ బోగోజు నాగేశ్వరాచారి,మండల ప్రధాన కార్యదర్శి బోనగిరి ఉపేందర్,మండల ఉపాధ్యక్షురాలు నాగన బోయిన చంద్రకళ, సీనియర్ నాయకుడు పోలెపల్లి దేవిరెడ్డి , నాయకులు గాంతి వెంకట రెడ్డి,లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీ నారాయణ, ఓలం గోవర్ధనగిరి, భూక్య బాలు నాయక్, మంగిశెట్టి నాగయ్య, వేముల సతీష్ రెడ్డి,ఎండీ ఖాసీం,వెలిశాల సవీన్ మంద బాబురావు, సింగంశెట్టి మధుకర్, జుజ్జూరి వీరభద్రా చారి, బానోత్ రంగమ్మ,బానోత్ రమేష్,బానోత్ సంపత్, వజ్జా శ్రీనివాస్ రావు , బొల్లోజు వీరన్న ,జాటోత్ సురేష్, బొద్దుల సతీష్, కంచు సురేందర్, జంగిటి అనిల్, కోనకటి రవీందర్ , వాంకుడోత్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి



కేసముద్రం,ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మునిసిపల్ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజాసంఘాల జనరల్ బాడీ సమావేశం సోమవారం తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు నీరుటి జలందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోడిశాల వెంకన్న మాట్లాడుతూ..12 ఫిబ్రవరి 2026 న దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక కర్షక గ్రామీణ సమ్మె లో కార్మికులు,రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.దేశం లో బిజెపి ప్రభుత్వం కార్మికులకు రైతులకు వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకు వచ్చిన చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుడికి పనికి తగిన వేతనం అడిగే హక్కు లేకుండా మోడీ నూతన కార్మిక చట్టాలను తీసుకు వచ్చి కార్మిక హక్కులను కాలరాసే విధంగా చట్టాలను కఠినంగా అమలు చేయాలని చూస్తున్నారని, వెంటనే ఈ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక, రైతు సంఘాలనాయకులు బండి దుర్గాప్రసాద్, సింగిరెడ్డి కరుణాకర్, సోమవరపు ఎల్లయ్య,షేక్ రజాక్ మియా, సారయ్య, తులసిమొగ్గ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయలను గౌరవించాలి

## - నూతన కొడకండ్ల గ్రామ సర్పంచ్‌గా ఎన్నిక అయిన మమతా సతీష్ గౌడ్ ను జనగాం జిల్లా ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయులుగా ఎన్నికైన దోర్ణం.ప్రభాకర్‌ని గురురత్న,అవార్డు పోందిన గురురత్న తమ్మి. దిలీప్ కూమార్‌ని గౌరవంగా సన్మానించిన బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ.





కొడకండ్ల,ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలం లోని ప్రభుత్వ పాఠశాలలను ఎంతో ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయలను గౌరవించాలి అనే ధృడసంకల్పంతో ఉన్న ఉపాధ్యాయలను గౌరవించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ అధ్యక్షులు గుర్రం రమేష్ తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు షేక్ అక్బర్, ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, ఈసీ మెంబర్ రవి.చిలుసాని పెరిక, ఉపాధ్యక్షులు నర్మేట మమతా రాణి, కార్యదర్శి పసునూరి సురేష్, సొసైటీ సభ్యులు కోట వెంకటరత్నం, శంకర్ రాజేంద్రప్రసాద్, సౌజన్య ఈ కార్యక్రమం లో హాజరు అవ్వడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కార్డులను వెంటనే వెనక్కి తీసుకోవాలి

## - జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల సాయిలు
## - ఐఎఫ్టియు సమక్షంలో ఆటో కార్మికుల నిరసన

నెల్లికుదురు ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్(సూర్య) రైతులు కార్మికులు పై పెట్టిన కొత్త చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లను కేంద్రం వెంటనే విరవించుకోవాలని లేనియెడల ఉద్యమం బలోపేతం చేయటంలో రైతులు కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని అఖిల భారత రైతుకుల సంఘం జిల్లా అధ్యక్షులుఆలకుంట్ల సాయిలు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో అఖిలభారతరైతు కూలీల సంఘం ఆధ్వర్యంలోఆటో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సాయిలు మాట్లాడుతూ భారతదేశంలో రోడ్డు ట్రాన్స్పోర్ట్ సేఫ్టీ యాక్ట్ డ్రైవర్లకి క్లీనర్లకి ఆటో డ్రైవర్లకి ట్రాక్టర్ డ్రైవర్లకి అన్ని రకాల మోటర్ వాహనాల నడిపే డ్రైవర్లకిభద్రతాలేకుండా పోయిందనిఅన్నారు. డ్రైవర్ల పైనఫైన్ వేయడం 20లక్షల జరిమానవేయడం జీవిత ఖైదీ చట్టం చేయడం ఇలాంటి వాటిపైన డ్రైవర్లకి సెక్షన్లను సెక్షన్ బ్యాంక్ కేంద్ర ప్రభుత్వం వెనికి తీసుకోవాలని, నాలుగులేబర్ కోడ్లనుతక్షణమేవెనక్కితీసుకోవాలని, రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి ఫిబ్రవరి12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ ఆటో కార్మికుల నిరసన కార్యక్రమంలో బైరు భద్రయ్య, పెదగాని వెంకన్న,తిరుమలప్రవీణు,భాను, సురేష్, భూక్య సికిందర్, బయలుహరిప్రసాద్, బైరు రవి, శ్రీధర్, భూక్య రాహుల్,రాజేష్ పాల్గొన్నారు.



# ఎంఆర్పిఎస్ తొలి దశ ఉద్యమ కారుడు

# మబ్బు వెంకన్న మాదిగ కన్నుమూత

## - కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబం

## - పలువురు ప్రజాప్రతినిధులు, స్నేహితులు నివాళి



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 02మేజర్ న్యూస్):మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (దండోరా) తొలి దశ ఉద్యమ కారుడు మబ్బు వెంకటేశ్వర్లు అలియాస్ వెంకన్న మాదిగ 62 కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఆయన నివాసంలో తుది శ్వాస విడిచారు.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రానికి చెందిన మబ్బు వెంకటేశ్వర్లు గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై 2012 నుంచి మంచానికే పరిమితమాయ్యడు. దండోరా (ఎం ఆర్ పీ ఎస్) తొలి దశ ఉద్యంలో మహిళా విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా గార్ల కు చెందిన సిరిపంగి రాణి నాగేశ్వరావు మాదిగ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలుగా కొన సాగుతున్న సమయంలో వెంకన్న మాదిగ ఉద్యమంలో సైనికుడిలా,చురుకైనా పాత్ర పోషించిన నాయకుడిగా ఎదిగాడు.విషయం తెలుసుకున్న అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు సిరిపంగి రాణి నాగేశ్వరావు మాదిగ మృతదేహానికి పూల దండ వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.తుడుం దెబ్బ స్టేట్ లీగల్ అడ్వజర్ పొడుగు శ్రీనాథ్, సీనియర్ జర్నలిస్టు గౌడుగు శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ గోగులోతు శాంతికిషన్ నాయక్,పిఎసిఎస్ మాజీ మూల మధుకర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, స్నేహితులు ఆ కుటుంబాన్ని ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతునికి భార్య లింగమ్మ, కొడుకు ప్రశాంత్, ఇద్దరు కూతుర్లు ప్రసన్న, ప్రవీణ ఉన్నారు. పెద్ద దిక్కుని కోల్పోయమని భోరున విలపిస్తున్న తీరు కలిచి వేసింది. మృతదేహాన్ని సందర్శించిన వారిలో ప్రముఖ కవి, రచయిత కొమిరే వెంకన్న మాదిగ, మాజీ ఎం పీ పీ, లీగల్ సెల్ కన్వీనర్ భూక్య కిషన్ నాయక్, కొండ్రు ఎల్లయ్య మాదిగ,ఆర్టిస్ట్ నాగన్న మాదిగ, నందగిరి భద్రయ్య,ఒబిలిశెట్టి వెంకన్న తదితరులు ఉన్నారు.



# టీఎస్ఎస్టీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు

# జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పరీక్షలు

కేసముద్రం,ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు ఎడ్ల బ్రహ్మ నంద రెడ్డి సభాధ్యక్షులుగా వ్యవహరించగా,జిల్లా సైన్స్ అధికారి బి. అప్పారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి అప్పారావు మాట్లాడుతూ..సాంఘిక శాస్త్రం అనేది విస్తృత పరిధిని కలిగిన విషయం అని, మన చుట్టూ ఉన్న పరిసరాలు, కుటుంబ వ్యవస్థ, సమాజం వంటి అనేక అంశాలను ఇది సమగ్రంగా అధ్యయనం చేస్తుందని విద్యార్థులకు కూలంకషంగా వివరించారు.సాంఘిక శాస్త్రం ద్వారా విద్యార్థులు సమాజాన్ని అర్థం చేసుకొని బాధ్యతాయు తమైన పౌరులుగా ఎదగగలరని పేర్కొన్నారు.అనంతరం సభాధ్యక్షులు బ్రహ్మనంద రెడ్డి మాట్లాడుతూ..సకల శాస్త్రాలలో సాంఘిక శాస్త్రం అత్యంత విస్తృతమైనది,దీని పరిధి అనంతమైనదని తెలి పారు.జిల్లాలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులం దరూ కలిసికట్టుగా, ఐకమత్యంతో పనిచేసి విద్యార్థులను నేటి సమాజానికి ఉపయో గపడే విధంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రతిభా పాటవ పరీక్షలలో ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియంలలో పాల్గొన్న విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రకటించారు. ఇంగ్లీష్ మీడియం లో మొదటి బహుమతి కడెం షార్వరి, టీజీ ఎంఎస్ చిలుకోడు,ద్వితీయ బహుమతి యు. మను శ్రీ, టీజీ ఎంఎస్ గుర్తూరు,ఉదయ్ కిరణ్, జడ్పీ హైస్కూల్ రాజోలు,తృతీయ బహుమతి ఆర్.రవికిర్తన్, జడ్పీ హైస్కూల్ చిట్యాల కైవసం చేసుకున్నారు.తెలుగు మీడియంలో మొదటి బహుమతి వై. విష్ణు ప్రియ, జడ్పీ హైస్కూల్ రాజోలు ద్వితీయ బహుమతి పి. తరుణ్, జడ్పీ హైస్కూల్ గుండ్రాతిమడుగు తృతీయ బహుమతి జి. హర్షిని, జడ్పీ హైస్కూల్ కొత్త పోచారం కైవసం చేసుకున్నారు.విజేతలకు మొదటి బహుమతి రూ. 2000, ద్వితీయ బహుమతి రూ.1000, తృతీయ బహుమతి రూ. 500 నగదు బహుమతు లతో పాటు ప్రశంసా పత్రం, జ్ఞాపికను అంద జేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బి.సిరి నాయక్,జిల్లా సోషల్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న, ట్రెజరర్ అంజుమ్ సుల్తానా ,కే.లక్ష్మారెడ్డి,ఎం. కిషన్, ఎం.రవి,ఎల్లా గౌడ్, రాధాదేవి,సునీత, సిహెచ్ స్వామి, ఎండి యాకుబ్ అలీ, కే.అనంతరెడ్డి, వి. రమేష్ తో పాటు జిల్లా లోని అన్ని ఉన్నత పాఠశాలల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.




# గ్రామపంచాయతీ నిర్మాణానికి భూమి పూజ

## - గ్రామ సర్పంచ్ పొన్నోటి బాలాజీ



దంతాలపల్లి,ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సోమవారం ఏఎంసి వైస్ చైర్మన్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ తో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో సుమారు రు .20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీని నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి వెంకన్న,వార్డు సభ్యులు,కార్యదర్శి వెంకన్న, బొల్లు వీరన్న ,సందీప్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.�d

# కొడకండ్ల మోడల్ స్కూల్లో చేరేందుకు ఇదే సువర్ణ అవకాశం

## - మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాను ప్రసాద్



కొడకండ్ల, ఫిబ్రవరి2మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండల కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్లో 2026--27 విద్యాసంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. అలాగే 7 నుంచి 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కూడా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు https://tgms.telangana.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19న నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ భాను ప్రసాద్ వెల్లడించారు.

# వార్డు అభివృద్ధికి సరికొత్త బాట

## - అండాలు గారికి ప్రజల బ్రహ్మరథం

## - అభివృద్ధే ధ్యేయం

## - కాంగ్రెస్ అభ్యర్థి తిరువాయిపాడి అండాలు ధీమా



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్) : జనగామ మున్సిపాలిటీ 14వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానన్న తిరువాయిపాడి అండాలు ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు ఇలాంటి ధీమాతో ఉండటం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది.గత పాలనలో 14వ వార్డు అనేక సమస్యలకు నిలయంగా మారిందని, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, స్వచ్ఛమైన త్రాగునీరు మరియు అంతర్గత రహదారుల నిర్మాణమే తన ప్రాధాన్యత అని ఆమె పేర్కొన్నారు.ఎల్లప్పుడూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని ఆమె హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, గ్యారెంటీలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని, ఇదే తన గెలుపుకు బాటలు వేస్తుందని అండాలు వెల్లడించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి 14వ వార్డులో భారీ మెజారిటీ సాధించాలని ఆమె పిలుపునిచ్చారు."వార్డు ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపిస్తే, 14వ వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతాను" అని తిరువాయిపాడి అండాలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి అభ్యర్థికి ఒక్కసారి అవకాశం కల్పించండి

- తెలంగాణ రాజ్యాధికారి పార్టీ నర్సంపేట ఇంచార్జి వంగ శిరీష రవి






నర్సంపేట ఫిబ్రవరి 02 సూర్య (మేజర్ న్యూస్) వరంగల్ జిల్లా నర్సంపేట ప్రజలకు తెలియజేసేదొకటే గత కొన్ని సంవత్సరాలుగా అగ్రవర్ణ రాజకీయ నాయకులే ఈ నర్సంపేట ఏలుతున్నారు .భూములను దోచుకోవడం తద్వారా పేద బీద ప్రజలని భయభ్రాంతులకు గురి చేసుకుంటూ ఇష్టానుసారంగా హోసింగ్ పర్మిషన్లకు వాళ్ళు డబ్బులు వసూలు చేసుకోవడం ఆ తర్వాత కోర్టులో ఉన్నటువంటి భూములు కూడా దౌర్జన్యంగా వ్యవహరించడం మాదన్నపేట రోడ్డు కావచ్చు నెక్కొండ రోడ్డుకు ఉన్నటువంటి భూములుగా మార్కెట్ దగ్గర కావచ్చు కోర్టులో ఉన్నటువంటి భూములు కూడా వదలకుండా హిస్టారీతికంగా వ్యవహరించి సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అంతేకాకుండా ఈ నర్సంపేటలో ఇదే ఈ వార్డుకు 17 వార్డుకు గతంలో 12 వార్డుగా ఉండే కాంగ్రెసు కౌన్సిలర్ గా గెలిచింద్రు టీఆర్ఎస్ కౌన్సిలర్ గా గెలిచింద్రు కానీ ఇక్కడ అభివృద్ధి మాత్రం ఏ మాత్రం కనిపించడం లేదు అభివృద్ధి కంటే వాళ్లు తమ సొంత ప్రయోజనాలకే ఎక్కువ ప్రిఫరెన్స్ ఇచ్చుకుంటున్నారు. ఎక్కడ కూడా అభివృద్ధి చేసిన దాఖలాలు కనిపించలేదు ఏ పేద ప్రజలను కూడా ఆదుకున్న కోణాల కల్పించలేదు మేము ఏమంటున్నామంటే అభివృద్ధిలో మేము గెలుపొందిన తర్వాత అభివృద్ధిని ముందుకు తీసుకుపోతాము పేద ప్రజలకు అండగా నిలబడతాము ఎక్కడైతే అక్రమాలకు పాల్పడుతున్నారో వాళ్ళందరి పైన అధికారులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకునే విధంగా చూస్తాము ముఖ్యంగా భూకబ్జాలకు పాల్పడుతున్న వీళ్లనుమాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదు ఇప్పుడు పోటీ చేస్తున్నటువంటి అభ్యర్థులు కూడా గతంలో పదవులు అనుభవించి ఉన్నారు సుదీర్ఘకాలంగా రాజకీయంలో ఉన్నటువంటి వ్యక్తులు ఉన్నారు. చాలా విచిత్రం కనిపిస్తుంది మేము బీసీ రాజ్యాధికార సమితి అండ్ బీసీ యునైటెడ్ ఫ్రంట్ నుంచి మేము పోటీ చేయడం జరుగుతుంది మాకు బడుగు బలహీన ప్రజల నుంచి పూర్తి సంపూర్ణమైనటువంటి మద్దతు ఉంది కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసమే ఇంకా ఈ ఎలక్షన్లలో నిలబడాలని చూస్తున్నారు మీరు గతంలో ఈ నర్సంపేటకు చేసినటువంటి అభివృద్ధి ఎక్కడ ఉంది అని అడుగుతున్నాను. మీరు అభివృద్ధి చేయలేదు మీకు ఎలా మనస్సు వస్తుందని అడుగుతున్నాము ప్రతిసారి మీరే ఇక్కడ నిలబడాలి అనుకోవడం ఇది మంచిది కాదు పేద ప్రజలకు కూడా అవకాశాన్ని కల్పించి అట్టడుగు బలహీన వర్గాలకు కూడా రాజ్యాధికారాన్ని చూపించాలనే దృక్పథం తోనే మేము ముందుకు వస్తున్నాము. మీరు ఎలాంటి భయానక సంఘటనలకు పాల్పడకుండా ఓటర్లను మభ్య పెట్టకుండా భయభ్రాంతులకు గురి చేయకుండా ఓట్లు అడగండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా సజావుగా ఎన్నికలు గనక నిర్వహించినట్లయితే కచ్చితంగా మేము ప్రజల మద్దతుతో గెలుపొందుతామని తెలియజేస్తున్నాము. మీరు నిలబడాలనుకున్నటువంటి కాంగ్రెస్ పార్టీ కానీ టిఆర్ఎస్ పార్టీ కానీ నేను చెప్పదలచుకున్నది ఒక్కటే మీరు అభివృద్ధిని చేయలేదు మళ్లీ వచ్చి ఓట్లు అడగకూడదు మీరు ఓట్లు అడగాలంటే మీరు చేసిన అభివృద్ధి ఏందో చూయించండి వర్షం వస్తే మాత్రం ఎక్కడ కూడా నీళ్లు పోయే పరిస్థితి లేదు ఇండ్లలోకి నీళ్లు చేరుతున్నాయి.మీ స్వార్థ ప్రయోజనాల కోసమే మీరు ముందుకు పోతున్నారు అలాంటిది మానుకోండి ప్రజలు ఆలోచిస్తున్నారు మార్పు కావాలని కోరుకుంటున్నారు ఖచ్చితంగా ఈసారి మార్పు దిశగా ప్రజలు వస్తున్నారు ప్రజలకు అండగా మేము ఉంటాము. గెలిపించడానికి ప్రజలు అహర్నిశలు కష్టపడుతున్నారు.దయచేసి మీరు ప్రజలను ప్రలోభాలకు గురి చేయొద్దు మా గెలుపును ఖచ్చితంగా ప్రజలు కోరుకుంటున్నారు అని వంగ శిరీష రవి యాదవ్ ఒక ప్రకటలో తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ముత్యాల నవీన్ ఎండి ఎజాజ్ రమ శ్రీలత బి అమల ఎండి నూర్జాన్ జరీనా షమీం బేగం ఐషా జాబిన్ సుల్తాన్ అనిత హస్కరి షహీన అమల సన పారిహిన్ మత్సార్ వాణి హైమ సాదియా బాలమ్మ వినోద తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్తోనే వచ్చే రోజుల్లో అభివృద్ధి

- బీఆర్ఎస్ అభ్యర్థులు డబ్బులు వృథా చేసుకోకండి
- ఏడేళ్లలో మునిసిపాలిటీ అస్తవ్యస్తం
- తండాల్లో ఏకగ్రీవాలకు ప్రయత్నించండి
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్



మరిపెడ,ఫిబ్రవరి 02,మేజర్ న్యూస్(సూర్య):గడచిన ఏడేళ్లలో మరిపెడ మున్సిపాలిటీ అస్తవ్యస్తంగా మారిందని,కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీకి నిధులు మంజూరైనా గత పాలకులు ఏ ఒక్క పని చేయలేదని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ ఆక్షేపించారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటీలోని లోక్య తండాలో బీఆర్ఎస్ కు చెందిన నాయకులు, మాజీ వార్డు మెంబర్ బోడ వీరన్న,బోడ శ్రీను,బోడ శ్రీనివాస్,బోడ తులస్యలతో పాటుగా 200 మంది బోడ సుజాత రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి కండువాలకు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలకులు పట్టణానికి చేసిందేమి లేదని,అందుకే ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారన్నారు.తండాకు చెందిన కీలక నేతలకు సైతం సముచిత గౌరవం లభించకే నేడు కాంగ్రెస్ గూటికి చేరన్నారు.బీఆర్ఎస్ అభ్యర్థులు కూడా విజ్ఞతతో ఆలోచించి నిర్ణయంతీసుకోవాలని, ఎన్నికల్లో పాల్గొని డబ్బులు వృథా చేసుకోకూడదని హితవు పలికారు.తండాల్లో అంతా ఒకే కుటుంబం అనుకుని ఏకగ్రీవాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,యువ నేత నూకల అభినవ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మాజీ సర్పంచులు పానుగోతు రాంలాల్, లక్ష్మిపతి,నాయకులు గంధసిరి అంబరీష,కాలం రవీందర్ రెడ్డి,కొంపెల్లి సురేందర్ రెడ్డి, అబ్బాయిపాలెం సర్పంచ్ బోడ సోమ్లా,ఉపసర్పంచ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ఉద్యోగుల పెండింగ్ డీఏ వాయిదాల బకాయిలను వెంటనే చెల్లించాలి

- టీఎస్సీ పిఎస్ఈయు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవిచంద్ర



గూడూరు ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏ వాయిదాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవిచంద్ర డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు మండలం లో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏలను వాయిదాల రూపంలో చెల్లించడం బాధాకరమని, ప్రభుత్వం సకాలంలో వీటిని చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వల్ల ప్రస్తుతం అవి 60కి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వాయిదాల ద్వారా రావలసిన మొత్తం సుమారు 1200 కోట్లకు చేరడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న 700 కోట్ల నిధులలో భాగంగా ఈ నెల తప్పనిసరిగా సీపీఎస్ బకాయిల కోసం కేటాయించాలని కోరారు. అలాగే గత ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని ( ఓ పి ఎస్ ) అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఈ పి ఎస్ ఈ యు మండల అధ్యక్షులు జి మల్లేశం, ప్రధాన కార్యదర్శి మనోహర్, జి చంద్రమౌళి, షాహిద్ అలీ, ఆర్ లక్ష పతి, వెనుక విజయ్, మడిపెద్ద శీను, డి రమేష్,ఎన్ కుమార్ స్వామి, గట్టు రజిత, స్ఫూర్తి వాహిని, సుస్మిత, ఉమామహేశ్వరి, ఎన్ ఉష, రమాదేవి, బి రవి, రవీందర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలను తీర్చడమే నా ముందున్న ఏకైక లక్ష్యం

- గ్రామ ఇంటింటి సర్వే ద్వారా సమస్యల గుర్తింపు
- ప్రతి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపుతా
- సర్పంచ్ దంతాలపల్లి పరుశరాములు



పెద్దవంగర; ఫిబ్రవరి 2; (సూర్య న్యూస్) : గ్రామ ప్రజల సమస్యలను తీర్చడమే నా ముందున్న ఏకైక లక్ష్యం అని వడ్డేకొత్తపల్లి సర్పంచ్ దంతాలపల్లి పరుశరాములు అన్నారు. సోమవారం పెద్దవంగర మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ దంతాలపల్లి పరశురాములు ఉప సర్పంచ్ ఎర్రగొల్ల రమేష్ మరియు పంచాయతీ కార్యదర్శి పరమేశ్వర్ తోపాటు కలిసి 'గ్రామ సమస్యల సర్వే' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో ప్రతి వార్డులో వార్డు సభ్యుడుతో కలిసి ఇంటింటి సర్వే చేపట్టడం ద్వారా సమస్యలను గుర్తించి, ఆ సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని సర్పంచ్ దంతాలపల్లి పరుశరాములు అన్నారు. 10 వార్డు ఇందిరా కాలనీలో ఉన్న సమస్యలపై అన్వేషణ చేశారు,వడ్డేకొత్తపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం కొరకు ఈ గ్రామ సమస్యల సర్వే ద్వారా తొలి అడుగు పడనుందని, ప్రతి ఇంటికి ప్రత్యక్షంగా వెల్లి సమస్యలను అడిగి తెలుసుకుని రికార్డు చేస్తామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దంతాలపల్లి లక్ష్మి, దండుగల సంధ్య శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, కరోబార్ పరుశరాములు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోండి



నల్లబెల్లి ,ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ సూర్య, లెంకాలపల్లి గ్రామంలో టి.జి.బీ బ్యాంక్ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు ఆర్థిక అక్షరాస్యత సదస్సు కళాజాత నిర్వహించారు. బ్యాంక్ ద్వారా పొందే ఉపయోగాలు ఈ విధంగా వివరించారు: క్రాప్ లోను తీసుకున్న వారు ఏడాది కాలంలో పునరుద్ధరణ చేయడం వలన 7% వడ్డీ మాత్రమే పడుతుందని మరియు కేంద్ర ప్రభుత్వం నుండి 3%వడ్డీ రాయతి పొందవచ్చు. కావున రైతులు వెంటనే బ్యాంక్ కి వచ్చి పునరుద్ధరణ చేయగలరన్నారు. లేని యెడల వడ్డీ రాయితీ రాకపోను,14% వడ్డీ విధించబడుతుందన్నారు. ఇతర బ్యాంక్ లతో పోల్చితే టి.జి.బి లో ఫిక్సడ్ డిపాజిట్ లపై అధిక వడ్డి(6.45%)పొందవచ్చు. వయోరుద్దులకు 0.50% ఇంకా అధన వడ్డీ వర్తిస్తుంది అన్నారు. బంగారు ఋణాలపై వ్యవసాయ నిమిత్తం రూ.9000/-గ్రాముకి చొప్పున ఋణం పొందవచ్చున్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా ద్వారా (రూ. 20/- తో, 18-70 సం. వారు అర్హులు, రూ. 2లక్షల బీమా), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా (రూ.436/- తో, 18-50 సం. వారు అర్హులు, రూ. 2లక్షల బీమా),ఎస్.బి.ఐ.జనరల్ (రూ.2000/- తో, 18-65 సం. వారు అర్హులు, రూ.40లక్షల బీమా) మొత్తంగా రూ.44లక్షల ఇన్సూరెన్స్ వార్షికానికి వర్తిస్తుంది. ప్రమాద భీమా ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసేవారు ఖచ్చితంగా పోలీస్ పంచనామా పొందు పర్చాలన్నారు. ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ మరియు ఎస్.బి.ఐ. జనరల్ హెల్త్ ఇన్సూరెన్స్ కూడా చేసుకోవచ్చున్నారు.అటల్ పెన్షన్ యోజన ద్వారా (18-40సం. వారు చేరితే)60 సం. తరువాత రూ.1000/- నుండి రూ. 5000/- వరకు పెన్షన్ పొందవచ్చున్నారు. ఏ.టి.ఎం. కార్డ్, మొబైల్ మరియు ఇంటర్నెట్ బ్యాంకింగ్ యొక్క ప్రయోజనాలు మరియు ఆన్లైన్లో జరిగే మోసాలు, ఓటిపి నెంబర అపరిచుతులకు తెలుపరాదన్నారు. ఒకవేల సైబర్ మోసానికి గురైతే టోల్ ఫ్రీ నెం. 1930కి వెంటనే సంప్రదించాలి అని సూచించారు. మహిళ సంఘాలను బలోపేతం చేయుటకు, సక్రమంగా కట్టే గ్రూపులకు అధిక లింకేజ్/ఋణం రూ.20 లక్షల వరకు బ్యాంక్ ఇస్తుంది. కావున అన్ని గ్రూప్స్ వాళ్ళు సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు. ముద్ర లోన్లు తీసుకున్న వారు సకాలంలో కట్టి అధిక లోన్లు తీసుకోవచ్చు. వ్యాపారం చేసుకునేవారు వాటి అభిరుద్ధి కొరకు ఎమ్.ఎస్.ఎమ్.ఇ లోన్స్ సంబందించిన డాకుమెంట్స్ పత్రాలను ఇచ్చి తీసుకోగలరు. ఖాతా ఉండి చాలా సంవత్సరాలు వాడని ఖాతాదారులు మీ ఆధార్, పాన్ కార్డ్ లేదా ఇతర సంబంధిత పత్రాలు ఇచ్చి కె.వై.సి చేయించుకొని మీ ఖాతా ను మరల పునరుద్ధరణ చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమానికి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్లు కిరణ్ నాయక్, మహేందర్, క్యాషియర్ భానుమూర్తి, గ్రామ సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి-రవీందర్, ఉప సర్పంచ్ కొలిపాక రఘుపతి,వార్డ్ మెంబెర్ ఈరబోయిన రమేష్ ,వి.ఓ.ఏ.లు షాహీన్, బ్యాంక్ మిత్ర గాధం రాకేష్, సుధగాని ప్రమోద్, గ్రామ పెద్దలు,గ్రామ రైతులు,మహిళ సంఘాల వారు హాజరయ్యారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### - బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం
### - కామారం ఉపసర్పంచ్ ఎలగొండ రాజు



ఆత్మకూరు ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కామారం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ ఎలగొండ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ప్రభుత్వం తోనే అభివృద్ధి చెందుతాయని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీ కోసం కష్టపడాలని పిలుపునిచ్చారు.

## సీఎం కప్ సెకండ్ ఎడిషన్ క్రీడలు ప్రారంభం

### - క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ ప్రారంభించిన ఎంపీడీవో మమతా బాయ్, బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు



బచ్చన్నపేట ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండల కేంద్రంలో జరిగిన సీఎం కప్ సెకండ్ ఎడిషన్ లో భాగంగా జడ్పీహెచ్ఎస్ బచ్చన్నపేటలో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలను బచ్చన్నపేట ఎంపీడీవో మమతా బాయ్ బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు, విద్యాశాఖ అధికారి వెంకట్ రెడ్డితో కలిసి క్రీడలను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ క్రీడాలు ఆడడం ద్వారానే మానసిక ఉత్సాహం కలుగుతుందని విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని క్రీడల్లో రానించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశించారు. కట్కూర్ గ్రామానికి చెందిన బచ్చన్నపేట మోడల్ స్కూల్ గర్ల్స్ ప్రథమ స్థానంలో నిలవగా,సీనియర్స్ కబడ్డీ బాయ్స్ లో ద్వితీయ స్థాయి, జూనియర్స్ కబడ్డీ గర్ల్స్ లొ ద్వితీయ స్థాయి, జూనియర్స్ ఖో ఖో బాయ్స్ ద్వితీయ స్థాయి మరియు జూనియర్స్ ఖో ఖో గర్ల్స్ ద్వితీయ స్థాయి. విజేతలుగా నిలిచారు వీరిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

## అందరిని ఆకర్షించేలా సీఎం కప్ ప్రారంభం

### - ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాసరెడ్డి



ఆత్మకూరు ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్ (సూర్య): గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారుల యొక్క నైపుణ్యాలను వెలికి తీసి మైదానపు కలికితురాయిల్లా తీర్చిదిద్ది వారిని ప్రపంచ స్థాయిలో మెరిసే విధంగా మలిచే అద్వితీయ విశిష్టత గల బృహత్తర కార్యక్రమం సీఎం కప్ క్రీడలు అని ఆత్మకూరు మండలం అభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రపంచ స్థాయిని చేరేందుకు ఆడే మొదటి మండల స్థాయి పోటీలు " ఫ్రమ్ రూరల్ టు గ్లోబల్ క్రాఫ్టింగ్ ఛాంపియన్స్ 2025 - 26" అనే నినాదంతో గ్రామం నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్ రెండవ ఎడిషన్ క్రీడా పోటీలు జడ్పిహెచ్ఎస్ ఆత్మకూరు క్రీడాస్థలం నందు ఫిబ్రవరి రెండవ తేదీ నుండి ప్రారంభమై మూడవ తేదీ మంగళవారం వరకు వరుసగా రెండు రోజులపాటు జరగనున్నాయి అని చెప్పారు.ఈ క్రీడా వేడుకల అధ్యక్షులుగా ఆత్మకూరు ఎంపీడీవో ఎం. శ్రీనివాస్ రెడ్డి , ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీమతి పర్వతగిరి మహేశ్వరి -రాజు, విశిష్ట అతిథిగా అతిథులు, ఎస్సై పి. తిరుపతి, కన్వీనర్ ఆత్మకూరు మండల విద్యాధికారి ఎన్. విజయకుమార్, జడ్పీహెచ్ఎస్ ఆత్మకూరు ప్రధానోపాధ్యాయురాలు పి. నిర్మల కుమారి, ఎస్ జి ఎఫ్ ఐ సెక్రెటరీ ఎస్.రజిత, సభ్యులు శంకర్, సురేష్ ,శ్రీలక్ష్మి, సుమలత తదితరులు పాల్గొన్నారన్నారు.సోమవారం నిర్వహించిన వాలీబాల్ క్రీడలో బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో ఆత్మకూరు ద్వితీయ స్థానంలో అక్కంపేట ,బాలికల విభాగంలో తిరుమలగిరి ప్రథమ స్థానంలో ,ద్వితీయ స్థానంలో పెద్దాపూర్ ,ఖో ఖో ఆటలో బాలుర విభాగంలో అక్కంపేట ప్రథమ స్థానంలో , ద్వితీయ స్థానంలో ఆత్మకూరు బాలికల విభాగంలో పెద్దాపూర్ ప్రథమ స్థానంలో , ఆత్మకూరు ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు.ఈ క్రీడల్లో ఆత్మకూరు మండలంలోని 16 గ్రామాలు పాల్గొన్నాయి.

## పర్యావరణ పరిరక్షణకై సీసీ కెమెరాల ఏర్పాటు

### - సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఫిబ్రవరి 2.బయ్యారం నుండి మహబూబాబాద్ వెళ్లే రహదారి వెంట లారీ ఆఫీస్ సమీపంలో కొన్ని రోజుల నుండి చెత్త చెదారం,కొబ్బరి బొండాల వ్యర్థాలను వేయడం వలన ప్రదేశం అంత దుర్వసన వస్తుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. దీనితో డంపింగ్ యాడ్లో కాకుండా జన సంచారానికి దగ్గరలో చెత్త ఉండటం ప్రజలకి బాగా ఇబ్బందులు కలుగుతున్నాయని అందిన పిర్యాదుల మేరకు జగ్గుతండా సర్పంచ్ స్పందించి పంచాయతీ నుంచి పలుమార్లు చెప్పిన కూడా కొంతమంది చెత్త వేయడం వలన జన సంచారానికీ, పర్యావరణానికి ఇబ్బందిగా మారిందని అన్నారు.సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ,ఉప సర్పంచ్ గుంజ వీరాస్వామి ఆధ్వర్యంలో సిసి కెమెరాల ఏర్పాటు చేసి నిఘా పెట్టడం జరిగిందన్నారు. రోడ్డు పక్కన చెత్త వేసిన వాళ్ళను గుర్తించి పంచాయతీ ద్వారా పన్ను విధించబడునని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఉష,సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రంలో వరి నాటు వేసిన బయ్యారం వ్యవసాయ అధికారి

### - రైతులు అధిక దిగుబడులను సాధించాలి
### - వ్యవసాయ అధికారి కే.రాజు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఫిబ్రవరి 2. బయ్యారం మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో కడియాల వెంకట్రావు వ్యవసాయ క్షేత్రం సందర్శించిన మండల వ్యవసాయ అధికారి ఏవో రాజు.వ్యవసాయ క్షేత్రంలో కూలీలతో వరినాట్లు వేసి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ వరి నాట్లు వేయడంలో మహారాష్ట్ర కూలీలు తనదైన శైలిలో వరి నాట్లు వేసి కాలి బాటలు విడిచిపెట్టడం జరుగుతుందని,దీని ద్వారా సస్యరక్షణ సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తూ శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని దీనిని రైతులు ఆచరించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో తీరని అన్యాయం

## - మండల కేంద్రంలో డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టి నిరసన




గూడూరు ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్( సూర్య)కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి చూపిన కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం మండల కేంద్రంలో నీ అంబేద్కర్ సెంటర్ వద్ద డీఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు బానోత్ దేవేందర్ నేతృత్వంలో కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకళ్లు మూసుకుని బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్,రాష్ట్ర నాయకులు శాంతి కుమార్,రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్ హాజరై ప్రసంగించారు.వారు మాట్లాడుతూ. మొత్తం కేంద్ర బడ్జెట్ రూ.53.47 లక్షల కోట్లలో విద్యారంగానికి కేవలం రూ.1,39,289 కోట్లు మాత్రమే, అంటే 2.6 శాతం నిధులే కేటాయించడం తీవ్ర అన్యాయం అని విమర్శించారు.ఇందులో పాఠశాల విద్యకు రూ.78,572 కోట్లు,ఉన్నత విద్యకు రూ.50,078 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు.సమగ్ర శిక్ష అభియాన్‌కు రూ.41,250 కోట్లు కేటాయించినప్పటికీ, ఆ పథకం లక్ష్యాలు నెరవేరే పరిస్థితి లేదని అన్నారు.ఈ బడ్జెట్ కేటాయింపులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం అసాధ్యమని,విద్యాసంస్థల్లో లింగ, సామాజిక అంతరాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అంగన్వాడీలు,పీఎం-శ్రీ పాఠశాలలు,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మధ్యాహ్న భోజన పథకం వంటి కీలక రంగాలకు సరిపడా నిధులు లేవని తెలిపారు.టాయిలెట్లు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాల కల్పన కూడా ఈ బడ్జెట్‌తో సాధ్యం కాదన్నారు.నూతన జాతీయ విద్యా విధానం--2020 పేరుతో ఏఐ ఇంటిగ్రేషన్, డిజిటల్ ఇన్‌ఫ్రా,స్కిల్ డెవలప్‌మెంట్,వృత్తి నైపుణ్య కోర్సులకు అధిక ప్రాధాన్యం ఇస్తూ,కార్పొరేట్ కంపెనీల అవసరాలకు అనుగుణంగా మానవ వనరులు తయారు చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.కోఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం దేశ జీడీపీలో 6 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో డ్రాపౌట్స్, లెర్నింగ్ గ్యాప్స్ రోజురోజుకు పెరుగుతున్నాయని, అవసరమైనంత మంది ఉపాధ్యాయులు లేకపోవడం, ఉపాధ్యాయ శిక్షణ, విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు నిధుల కొరత ఉందని తెలిపారు.కేంద్ర విశ్వవిద్యాలయాలు మౌలిక సదుపాయాల లేమితో కునారిల్లుతున్నాయని విమర్శించారు.10 వేల మెడికల్ సీట్లు పెంచుతామని ప్రకటించినప్పటికీ, ఎన్టీఏ నిర్వహించే నీట్ పరీక్షపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, వైద్య విద్య సంపన్న వర్గాలకే పరిమితమవుతోందని అన్నారు.ఎయిమ్స్,ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థలు గ్రామీణ విద్యార్థులకు అందుబాటులోకి రావాలని డిమాండ్ చేశారు.పీఎం--ఉష పథకం కింద మంజూరైన ఇంటిగ్రేటెడ్ లేడీస్ హాస్టల్స్ బడ్జెట్ లేక మధ్యలోనే ఆగిపోయాయని,డిజిటల్ విద్య నిర్ణయాలు గ్రామీణ-పట్టణ విద్యార్థుల మధ్య డిజిటల్ డివైడ్‌ను మరింత పెంచుతున్నాయని అన్నారు.గతంలో కేటాయించిన బడ్జెట్‌లోనూ 20 నుంచి 30 శాతం నిధులు ఖర్చు చేయలేదని, బడ్జెట్ కేటాయింపులు పేపర్లకే పరిమితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి సూర్య ప్రకాష్,భూక్య శ్రీకాంత్, గుగులోతు శివవర్మ, మండల నాయకులు గణేష్, నవీన్, చంటి, శేఖర్, రేవంత్, విక్రమ్, వినయ్, మురళి, వెంకట్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యూ ఆదర్శ ఆటో యూనియన్ ఎన్నిక

నల్లబెల్లి, ఫిబ్రవరి 2 సూర్య మేజర్ న్యూస్ : నల్లబెల్లి మండలంలోని నందిగామ, రేలకుంట జంట గ్రామాల ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం పనిచేసే 'న్యూ ఆదర్శ ఆటో యూనియన్' నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఆటో డ్రైవర్ల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో యూనియన్ బలోపేతానికి, డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీని ప్రకటించారు.యూనియన్ అధ్యక్షుడిగా మోర్తాల రామారావు.ఉపాధ్యక్షుడు గుగులోతు శంకర్.కోశాధికారి రచ్చ నరేష్.కార్యదర్శి రాచెల్లి దిలీప్.సలహా కార్యదర్శి సిహెచ్ బస్వరాజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రామారావు మాట్లాడుతూ. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన తోటి డ్రైవర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆటో డ్రైవర్ల మధ్య ఐక్యతను పెంపొందించడమే కాకుండా, విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను ఐక్యంగా ఎదుర్కొంటామని పేర్కొన్నారు. యూనియన్ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటూ అందరి సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు యాకయ్య, కిషన్, నాగేందర్, సురేష్, అశోక్, రాము, అనిల్, పృథ్వీ రాజు, సుమన్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్ శాంతి కిషన్ నాయక్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఫిబ్రవరి 2. బయ్యారం మండల కేంద్రంలోనీ ముస్తఫా నగర్ అంగన్వాడీ సెంటర్ ను బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడీ సెంటరులో పిల్లలు,గర్భిణులు,బాలింతలు ఎంత మంది రిజిస్టర్ అయి ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం ఇచ్చే ఫుడ్ గుడ్డు, పోషక ఆహారం ఇస్తూ చిన్న పిల్లల బరువును చెక్ చేశారు.సెంటర్ లో ఉన్న అన్ని పరిసరాలు చూసి అంగన్వాడీ కార్యకర్త లలిత పనితిరును అభినందించారు.

# ముల్కనూర్ సమ్మక్క హుండీ ఆదాయం రూ.8.67 లక్షలు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 02(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరకు సంబంధించిన హుండీ ఆదాయాన్ని సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో లెక్కించారు. ఈ సందర్భంగా మొత్తం రూ.8,67,296 ఆదాయం లభించినట్లు అధికారులు వెల్లడించారు. హుండీ కౌంటింగ్‌లో నోట్ల రూపంలో రూ.7,25,155, నాణేల రూపంలో రూ.1,29,161, చినిగిన నోట్లుగా రూ.4,000, తడిచిన నోట్లుగా రూ.8,980 లభించాయి. అదేవిధంగా మిశ్రమ వెండి 249 గ్రాములు, మిశ్రమ బంగారం 390 మిల్లీ గ్రాములు వచ్చినట్లు దేవాదాయశాఖ పరిశీలకులు డి. అనిల్ తెలిపారు. హుండీ ద్వారా లభించిన నగదు, ఆభరణాలను ముల్కనూర్ గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల ఐలయ్యలకు అందరి సమక్షంలో అప్పగించినట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి పి.కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జంగం పూర్ణచందర్, శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు దేవదాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై నుండి పడి గీతన్నకు తీవ్ర గాయాలు



పాలకుర్తి ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని చెన్నూర్ గ్రామానికి చెందిన మోలుగురు మల్లేష్ గౌడ్ రోజు వారి వృత్తిలో భాగంగా సోమవారం మధ్యాహ్నం తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తున్న క్రమంలో ప్రమాదవాశత్తు జారీ కింద పడడం తో ఛాతి భాగం, వెన్నుపూసకు బలమైన గాయాలు తగిలి పరిస్థితి విషమంగా ఉండడంతో హుటాహుటిన భాదితున్ని వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ కు మెరుగైన చికిత్స కోసం తరలించారు. భాదితునీ కుటుంబానికి మెరుగైన చికిత్స అందించి ఆదుకోవాలని గౌడ జన పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కో ఆర్డినేటర్ మోలుగురి యాకయ్య ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు.